18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





అనంతపురం | శ్రీ సత్యసాయి

శనివారం | 28 డిసెంబర్ 2024 | పేజీలు 15



అల్ట్రాటెక్ సిమెంట్ నాకు వర్క్ ఆర్డర్ ఉన్నా పాండ్ యాష్ రవాణాకు అనుమతి ఇవ్వలేదు

దీంతో తాను అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యానికి క్షమాపణ చెబుతున్నా

ప్రజల సంక్షేమానికి నా నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కట్టుబడి ఉంటా

అల్ట్రాటెక్ సిమెంట్ మూతపడుతుందనే తీవ్ర బాధతో క్షమాపణ చెబుతున్నాను

దీనికోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధం

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

# న్యాయం కోసం పోరాడుతా..

అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యానికి బహిరంగంగా క్షమాపణ చెబుతున్నానని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం అనంతపురం నగరంలోని ఆయన నివాసంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్ట్రాటెక్ సిమెంట్ తనకు పాండ్ యాష్ రవాణా చేసేందుకు సంబంధించి వర్క్ ఆర్డర్ ను అందించారని తెలిపారు. అన్ని అనుమతులు, అన్ని పర్మిట్లు ఉన్న తనను పాండ్ యాష్ రవాణా చేసేందుకు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. తన నియోజకవర్గం, తన నియోజకవర్గంలోని ప్రజల అభివృద్ధి సంక్షేమానికి తాను ఎంత దూరమైనా వెళ్తానని స్పష్టం చేశారు. కేవలం తమ స్వార్ధ ప్రయోజనాల కోసం తనను అడ్డుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

03



**అనంతపురం మేజర్ న్యూస్**

ముద్దనూరు కేంద్రం నుంచి పాండ్ యాష్ రవాణా చేసేందుకు ఎదురైనా అనేక అడ్డంకులను అధిగమించేందుకు అనేక ప్రయత్నాలను చేశానన్నారు. వీటికి సంబంధించి పోలీసుల కు ఉన్నతాధికారులకు నివేదికల ద్వారా అనుమతులను కోరానని కానీ వాటిని ఇప్పటివరకు నెరవేర్చకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు.

**పరిశ్రమ మూతపడుతుందని తన ఆవేదన**

సరైన సమయానికి అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కి పాండ్ యాష్ అందించకపోవడంతో సిమెంట్

# కిల్ కిల్ "నఖిల్ 840" !!

చిన్నారుల ఫ్యాషన్ షోకు అనుమతి లేదోచ్...

- సంబంధిత శాఖల నుండి అనుమతి లేకుండానే వసూళ్లు
- కట్టడి చేసిన ఐసిడిఎస్ కొరడా ఝుళిపించిన 4వ పట్టణ పోలీసులు
- నగరంలో పలుచోట్ల స్పాన్సర్స్ పేరుతో ఫ్లెక్సీలు
- తీగ లాగితే కదిలిన అక్రమార్కుని డొంక

సూర్య ఎఫెక్ట్

08



రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో

# పనిచేయాలి..

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలలో మరణాల సంఖ్య తగ్గించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపే వారిమీద కేసు నమోదు చేసి జైలు శిక్ష పడేట్టు చెయ్యాలన్నారు. ప్రమాదములు తరచుగా జరిగే ప్రదేశాలను ఒక కమిటీ ద్వారా గుర్తించి తగు చర్యలు తీసుకోవలని సూచించారు. గత సమావేశంలో సూచించిన విషయాలపై కార్యాచరణ గురించి చర్చించారు. హెల్మెట్ ధరించకుండా, మద్యం సేవించి

మిగతా 2లో




# పెద్దాసుపత్రిలో ఘరానా మోసం

గర్భవతులకు కేంద్ర ప్రభుత్వం అందించే డబ్బులకు ఎసరు

ఒక్కొక్కరి నుంచి రూ. 2500 వసూలు చేస్తున్న ఘనుడు

**ఆరోగ్యశ్రీ సిబ్బంది చేతివాటం**

**వయస్సు తక్కువ ఉందని అదనపు మోత**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**పట్టించుకునే నాథులే కరువయ్యారు..**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఘరానా మోసాలకు నిలయంగా మారింది. ఆసుపత్రికి సంబంధించి వారు సిబ్బందో కాదో తెలియదు. కానీ అమాయకమైన ప్రజలను మోసం చేయడంలో వారు దిట్టగా మారారు. ఇటీవల గార్లదిన్నెకు చెందిన ఓ మహిళ కు తాను ఆసుపత్రిలో పని చేస్తానని 6500 దోచుకెళ్లిన

మిగతా 2లో

ప్రజలను నమ్మించి మోసం చేయడం

# చంద్రబాబుకు అలవాటే!





- ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చి ఇప్పుడు ప్రజలకు వంచన
- వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షుడు అనంత మండిపాటు
- నగరంలో వైసీపీ శ్రేణులతో కలిసి భారీగా పోరుబాట ర్యాలీ
- ఎస్ఈ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేత
- ఆరు నెలల్లోనే చంద్రబాబు ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత
- సూపర్ సిక్స్ హామీల అమలులో ఘోర వైఫల్యం
- చంద్రబాబు అబద్ధాలు, మోసాలను ప్రజలను గమనిస్తున్నారు
- ప్రజలకు మెరుగైన పాలన అందించలేని

**చేతకాని ముఖ్యమంత్రి చంద్రబాబు**

- వైసిపి రాష్ట్ర నాయకులు అనంత చంద్రరెడ్డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:**

అధికారం కోసం ప్రజలను నమ్మించడం.. సీఎం కుర్చీలో కూర్చోగానే ప్రజలపై భారాలు మోపడం, మోసం చేయడం చంద్రబాబుకు అలవాటేనని వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని మండిపడ్డారు. ప్రజలను దగా చేయడం.. వంచించడం.. నిట్టనిలువునా ముంచడంలో చంద్రబాబు ట్రిబుల్ పీహెచ్‌డీలు చేశారన్నారు. కరెంట్ చార్జీల బాదుడుపై శుక్రవారం వైఎస్ఆర్‌సీపీ పోరుబాట నిర్వహించింది. నగరంలోని పాతూరులో ఉన్న బ్రహ్మం గారి గుడి వద్ద నుంచి పవర్ ఆఫీస్ వరకు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 4లో



# 10 మంది గంజాయి ముఠా అరెస్టు

- 4,270 గ్రాముల గంజాయి, 10 సెల్ ఫోన్లు స్వాధీనం
- మహారాష్ట్ర నుంచి అక్రమంగా తీసుకొచ్చి అనంతపురంలో విక్రయం
- రూ.83 వేలు విక్రయిస్తున్న వైనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ పి.జగదీష్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పదిమంది గంజాయి ముఠాను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 4270 గ్రాముల గంజాయి, పది సెల్ ఫోన్లు వారి నుంచి స్వాధీనం చేసుకున్నామని ఆయన వెల్లడించారు. అరెస్టు అయిన వారి వివరాలను ఆయన తెలిపారు.

గంజాయి ముఠా వివరాలు : 1) తాడిపత్రి సయ్యద్ మహమ్మద్ నవాజ్, వయస్సు 23 సం., గుత్తి రోడ్డు, ఆర్వీనాయుడు కాలనీ,

మిగతా 3లో

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**- పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతగా భావించాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శు భ్రత తో పాటు తమ ఇళ్ల వద్ద ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. శుక్రవారం డ్రైడే ఫ్రైడేలో భాగంగా పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పట్టణములోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో పదవ వార్డు మూగ బసవన్న కట్ట లైన్ కాలువలు, నవత ఆఫీస్, 11వ వార్డు ప్రాంతంలోని డ్రైనేజీలను సిబ్బంది చేత శుభ్రం చేయించారు. అక్కడ దోమల వ్యాప్తి నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఆ ప్రాంతంలో రహదారుల వెంబడి పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ట్రాక్టర్ ద్వారా బయటి ప్రాంతాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- ఉరవకొండ తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను గ్రామ రైతులు సద్వినియోగం చేసుకో వాలని ఉరవకొండ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. మండల పరిధిలోని రాకెట్ల రెవెన్యూ గ్రామంలో శు క్రవారం తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతులు తమ భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న వాటిని వ్రాతపూర్వకంగా అర్జీలు సమర్పించాలని ఆయన కోరారు. పొలాల్లో దారులపై ఆ ప్రాంతంలో సాగులో ఉన్న ప్రతి రైతు హక్కు కలిగి ఉంటారని, రాస్తా విషయంలో రైతులను ఇబ్బందులు పెట్టకుండా వారు వెళ్లేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. తెదేపా నాయకులు నెట్టెం రామ్మోహన్, సిసింద్రీ నాయుడు మాట్లాడుతూ భూవివాదాలను పరిష్కరించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోరాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ సదస్సుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని, ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతులు దాదాపు 50 అర్జీలను రెవెన్యూ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు, వీఆర్వోలు కృష్ణ కీర్తి, వెంకట నాయుడు, దేవదాయ శాఖ ప్రత్యేక అధికారి కె. విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ గౌడ్, గ్రామ సర్వేయర్లు శ్రీకాంత్, రామ్ రహీం, ఎంపీఈవో రామ్మూర్తి, సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ హరికృష్ణ, ఏ హెచ్ ఏ నిఖిల, తేదేపా నాయకులు దేవినేని నరేంద్ర, నెట్టెం పాండురంగ, నర్రా రామప్పు, తుముటీ శ్రీనివాసులు, రామచంద్రప్ప, గ్రామ పెద్దలు ఎన్.వి రమణ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

వాహనాన్ని నడిపే వారిపైన పోలీస్ మరియు రవాణా శాఖ సమన్వయముతో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేసే వారికి చట్టాల గురించి తెలియ చేయాలని,జిల్లా విద్యాధికారి ద్వారా ప్రతి పాఠశాలకు సంబంధించిన ప్రైవేట్, స్కూల్ యాజమాన్యం నిర్వహించే బస్సులలో వెనక భాగమున సీసీ కెమెరా అమర్చే విధంగా స్కూల్ యాజమాన్యాలకి ప్రత్యేక ఆదేశాలు జారీచేయాలన్నారు. పిల్లల తల్లి దండ్రులచేత సమావేశం నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకునేలా పాఠశాలల యజమాన్యం కు తెలియజేయాలన్నారు. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యంతో, ప్రైవేటు స్కూళ్లలో చదివే పిల్లల తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేసి రహదారి ప్రమాదలు తగ్గించాలన్నారు. హెల్మెట్‌పై వాహనదారులకు అవగాహనకోసం ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలని, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ప్రధాన కూడలిలో అవగాహన ఫ్లెక్సీలను ప్రదర్శించాలని జిల్లా రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 31 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని వాటిలో ఎన్హెచ్ఏఐ 13 బ్లాక్ త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ఎన్ హెచ్ ఆధ్వర్యంలో 10 బ్లాక్ స్పాట్స్ పనులు పూర్తి చేయడం జరిగిందని ,మిగిలిన 3 బ్లాక్ స్పాట్స్ త్వరలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల కూడలిలో మరియు ధాబాలు మరియు రెస్టారెంట్లలో అన్ని చోట్ల సిసి కెమెరాలు ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.కదిరి-మదనపల్లి జాతీయ రహదారిలో రబ్బరు పట్టీలను ఏర్పాటు చేయాలని, అన్ని హైవేలకు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు భద్రత కోసం ప్రతి మూడు నెలలకోసారి ర్యాలీలు మరియు అవగాహన శిబిరాలను నిర్వహించాలని, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని జిల్లా రవాణాశాఖ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కదిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎన్ హెచ్ ఏ అధికారి భరత్, జిల్లా వైద్యాధికారి మంజువాణి, డిఇఓ క్రిష్టప్ప, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, ఆర్అండ్బి ఎస్సి సంజీవరావు, పంచాయతీరాజ్ శాఖ మురళీమోహన్,ఆర్టీసీ జనరల్ మేనేజర్ మధుసూదన్ ల తోపాటు జిల్లాస్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ మరియు రోడ్ సేఫ్టీ కమిటీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో చీకట్లు కమ్ముకుంటున్నాయి

**సంపద సృష్టి పేరుతో బాదుడే బాదుడు**

**పెంచిన విద్యుత్ చార్జీల ను తగ్గించాలి**

**కరెంట్ చార్జీల పెంపుపై వైఎస్సార్ సీపీ నిరసన**

**విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించిన వైఎస్సార్ సీపీ శ్రేణులు**




**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ ఆరు నెలల కాలంలో రాష్ట్రం ప్రజల జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త మెట్టు గోవింద రెడ్డి ఆరోపించారు . విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఆయన ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు శుక్రవారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని వినాయక సర్కిల్ నుండి కణేకల్లు రోడ్డు లో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ఈ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ లో " ఇది కూటమి ప్రభుత్వమా... కాదు కాదు మోసకారి ప్రభుత్వం", బాదుడు తో సంపద సృష్టిస్తున్న చంద్ర బాదుడు " "మోసకారి హామీల మాయల మరాఠీ " "అబద్దాలకు అంబాసిడర్ చంద్రబాబు" అంటూ నినాదాలు చేశారు. విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రోడ్డు పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మెట్టు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచబోమని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని చంద్రబాబు తుంగలో తొక్కారని ఆరోపించారు. హామీలు ఇవ్వడం , అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ హామీలను విస్మరించి ప్రజలను మోసగించడం చంద్రబాబు నైజమని విమర్శించారు.

అలాగే ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొసాగించాలని , తప్పుడు హామీలతో గద్దెనెక్కి కరెంటు చార్జీల పెంపుతో ప్రజలకు చుక్కలు చూపుతున్న ఈ కూటమి ప్రభుత్వం తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన రూ,15,485.36 కోట్ల చార్జీల బాదుడును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సంపద సృష్టి అంటే ఏమో అనుకున్నామని, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అప్రకటిత విద్యుత్ కోతలతో కూడా చంద్రబాబు సంపద సృష్టిస్తున్నారని ఎద్దేవాచేశారు. అలాగే అక్రమంగా ఇసుక, మట్టి , పీడీఎస్ రైస్ తరలించి పార్టీ నాయకులకు సంపద సృష్టిస్తున్నాడని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ హామీలతో గద్దెనెక్కిన బాబు ఒక్క హామీని కూడా నెరవేర్చలేక పోవడం సిగ్గు చేటన్నారు. ఇంకా పలువురు నాయకులు మాట్లాడారు. అనంతరం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలనే పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆ శాఖ ఏఈ బాలచంద్ర కు అందజేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు ఉపేంద్ర రెడ్డి, ఆలేరు రాజగోపాల్ రెడ్డి,ఎస్టీ సిద్దప్ప, నాగిరెడ్డి, కేశవరెడ్డి, రవీంద్ర నాథ్ రెడ్డి, వరికూటి అంపారెడ్డి, రాజ్ కుమార్, సుదర్శన రెడ్డి, రహంతుల్లా ,బీటీపీ గోవిందు, వీరభద్రారెడ్డి, శివారెడ్డి, ఆనంద్ రెడ్డి, యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి, మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చేర్ పర్సన్ కె. ఉషారాణి , గుమ్మగట్ట, బొమ్మనహాళ్ మండల కన్వీనర్లు గొల్లపల్లి కాంతారెడ్డి, రామాంజినేయులు ,దిలావర్ భాష, రాయంపల్లి రామాంజినేయులు, మేకల శ్రీనివాసులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జడ్పీటీసీ, ఎంపీపీలు డుమ్మా :**

కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు వైఎస్సార్ సీపీ అధిష్టానమే పిలుపునిచ్చినా పార్టీ గుర్తుతో గెలిచి ప్రజాప్రతినిధులుగా అధికారం అనుభవిస్తున్న ఐదు మండలాల జడ్పీటీసీ లు , ఎంపీపీలు ఈ నిరసన కార్యక్రమానికి దూరంగా ఉండడం శోచనీయం. అలాగే ఐదు మండలాలతో పాటు టౌన్ కన్వీనర్లు మొత్తం 7 మందిలో కేవలం ఇద్దరు మాత్రమే హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. వారి అలక టికెట్ ఇచ్చిన పార్టీ పైనా...లేక ప్రస్తుత నాయకత్వం పైనా ...అని పార్టీ కార్యకర్తలు చర్చించుకోవడం కొసమెరుపు.

## పెద్దాసుపత్రిలో ఘరానా మోసం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉదంతం మరువకముందే. మరో ఘరానా మోసం బయటపడింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ ఆరోగ్యశ్రీ విభాగంలో తాను సిబ్బంది అని బోయ శివయ్య అనే వ్యక్తి అక్కడికి ప్రసవం కోసం వచ్చిన వారి నుంచి యదేచ్ఛగా డబ్బులను వసూలు చేస్తున్నాడు. వీటికి సంబంధించి ఆయా విభాగాలలో ఉన్నతాధికారులకు చెల్లించాల్సి ఉంటుందని లబ్ధిదారులకు తెలియజేస్తూ ఒక్కొక్కరి నుంచి రెండువేల వరకు వసూలు చేస్తున్నాడు. కేంద్ర ప్రభుత్వం ప్రసవం అనంతరం వారి వైద్య ఖర్చుల నిమిత్తం అందజేసే 12500 రూపాయలను వారి ఖాతాలోకి వేయాలంటే తనకు తప్పనిసరిగా రెండు వేల రూపాయలను అందజేయాలని ఇతను హుకుం జారీ చేశాడు. ఏకంగా తన ఫోన్ పే ద్వారా లబ్ధిదారుల నుంచి ఎలాంటి భయం లేకుండా యథేచ్ఛగా వసూలు చేస్తున్నాడు. ఇంత దర్జాగా డబ్బులు వసూలు చేస్తున్నాడు అంటే దీని వెనుక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారుల అత్యంత పెద్ద ఎత్తున వారి ప్రమేయంతోనే ఈ వ్యవహారం మొత్తం కొనసాగుతోందని







తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. తాను ఆరోగ్యశ్రీ సిబ్బందిని కేంద్ర ప్రభుత్వం అందించే 12500 మీకు చేరాలంటే తప్పనిసరిగా రెండు వేల రూపాయలను అందించాల్సి ఉంటుందని లేకపోతే డబ్బులు రావని వారిని మోసాలకు గురి చేస్తున్నాడు. మరో వారం రోజులలోనే మీకు మొత్తం డబ్బులు జమ అవుతాయని వారితో నమ్మబలికి వారి నుంచి అత్యంత చాకచక్యంగా తన ఫోన్ పే ద్వారా డబ్బులను వసూలు చేస్తున్నాడు. అతను మోసం చేసిన వారి వివరాలు ఇలా ఉన్నాయి...

ఎమ్మిగనూరు మండలంలోని ఏనుగు బాల గ్రామానికి చెందిన వెంకటమ్మ ఈనెల 17వ తేదీన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరింది. ఆమెకు 18వ తేదీ ప్రసాదం అయింది. ప్రసవం అయిన వెంటనే సంబంధిత వివరాలతో ఇతను వార్డులలో సంచరించి ప్రసవం అయిన వారి వివరాలను సేకరించి ఏకంగా వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని తొలుత 750 రూపాయలను వేయించుకున్నాడు. దీనికి మరో కారణం కూడా ఉంది. ఆమెకు ఆధార్ కార్డులో వయస్సు తక్కువ ఉందని దీంతో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని డబ్బులు కూడా పడవని వారిని నమ్మించి వాటిని వసూలు చేశాడు. మరో రెండు రోజుల తర్వాత 19వ తేదీన బోయ శివయ్య ఫోన్పే కు మరో రెండు వేల రూపాయలను వేయించుకున్నాడు.

మరో దంపతులు ఈశ్వర్ మల్లేశ్వరి లను కూడా ఇలాగే మోసం చేశాడు. వారు ఈనెల 18వ తేదీన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ వార్డులో చేరారు. వారికి 19వ తేదీ బాబు జన్మించాడు. అదే రోజు తనకు 2000 రూపాయలను అందిస్తే కేంద్ర ప్రభుత్వం అందించే డబ్బులు పడతాయని వారని కూడా మోసం చేశాడు.

ఈ వ్యవహారంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారుల పూర్తి సహాయ సహకారాలతోనే ఇలాంటి వ్యవహారాన్ని కొనసాగిస్తున్నాడంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం ఆరోగ్యశ్రీ కి సంబంధించి యథేచ్ఛగా డబ్బులు వసూలు చేస్తున్న అక్కడి సిబ్బంది ఉన్నతాధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరి వాటా వారికి చేరుతున్న నేపథ్యంలోనే ఈ వ్యవహారం మొత్తం అత్యంత సులభంగా కొనసాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మోసాలకు మాత్రం కొదువ లేదంటూ ఇలాంటి వ్యవహారాలే ప్రధాన నిదర్శనంగా మారాయి.

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

సాధారణంగా గైనిక్ వార్డు లేబర్ వార్డు పరిసర ప్రాంతాలలో ఇతర వ్యక్తులను అనుమతించకుండా సెక్యూరిటీ సిబ్బంది అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది వారిని దూషించడం వారిపట్ల అనుచితంగా వ్యవహరించడం రోజువారి తంతుగా మారింది. అలాంటి చోట బోయ శివయ్య అనే వ్యక్తి ఏకంగా అమాయకమైన దంపతులను కేంద్ర ప్రభుత్వం అందించే డబ్బుల ఆశ చూపి యదేచ్ఛగా వ్యవహారాన్ని కొనసాగిస్తున్నాడు అంటే దీని వెనుక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారుల పూర్తిస్థాయి ప్రమేయం ఉందని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. వారి కను సన్నలలోనే ఈ వ్యవహారం మొత్తం కొనసాగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటిని కట్టడి చేయాల్సిన అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుండగా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు.

# న్యాయం కోసం పోరాడుతా..

▸▸ మొదటి పేజీ తరువాయి

కర్మాగారం మూతపడుతుందని తన ఆవేదనను వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో కన్నీటి పర్యంతమయ్యారు. సరైన సమయానికి అందించకపోవడంతో అక్కడి కార్మికులు కూడా తీవ్ర అవస్థలు పడే పరిస్థితి నెలకొందని దీంతో తన నియోజకవర్గంలోని ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న పరిశ్రమలకు తన వంతు సహకారాన్ని అందించక పోవడంతో తీవ్ర ఆవేదనకు లోనైనానని చెప్పారు. పరిశ్రమలు మూతపడితే అక్కడి 40,000 మంది ప్రజానీకం తీవ్ర అవస్థలు పడతారన్నారు. గత ప్రభుత్వ హయాంలో తన దాడులను సీజ్ చేయడమే కాకుండా వాహనాలపై దాడులకు దిగారని ఇది తీవ్రమైన అన్యాయం అనే తెలిపారు. తన ఇంటిపై దాడికి పాల్పడిన సంఘటనలో తనకు పూర్తి అండగా నిలిచిన కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. తాను ఈ స్థాయికి చేరినానని దానికి ప్రధాన కారణం కార్యకర్తలేనని ఆయన తెలియజేశారు. కార్యకర్తలతోనే తమ కుటుంబం ఈ స్థాయిలో నిలబడిందన్నారు. తమకు కష్టం వచ్చినా వారే తమ ప్రధాన ఆస్తి అనే స్పష్టం చేశారు.

### డబ్బుల కోసం వ్యాపారం చేయలేదు

పాండ్ యాష్ రవాణాకు సంబంధించి కేవలం డబ్బుల కోసం మాత్రమే తాము రవాణా వ్యవహారాన్ని నడపలేదని తన నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమలకు ఇచ్చిన హామీల మేరకు తనకు వర్క్ ఆర్డర్ ఉందని వారికి న్యాయం చేయాలని అదే విధంగా తన నియోజకవర్గంలో పరిశ్రమల అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతోనే వ్యవహారం కొనసాగిస్తున్నానని తెలిపారు. తాము తమ కుటుంబం అష్ట ఐశ్వర్యాలతో పెరిగిందన్నారు. జమాన కాలంలోనే తమ ఇంటిలో కార్లు ఉన్నాయని వాస్తవాన్ని గుర్తించాలన్నారు. వాస్తవాలను మరిచి ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. అప్పటిలోనే ఉన్నతమైన విద్యను అందించేందుకు తన కుటుంబ సభ్యులు మంచి పాఠశాలల్లో చేర్పించి ఉన్నత బుద్ధులను అందించారన్నారు. తన కుటుంబం కోసం తాను క్లీనర్, వాచ్మెన్ గా కూడా పనిచేస్తానన్నారు.

### పోలీసుల వ్యవహారం సరైంది కాదు

పాండ్ యాష్ రవాణా వ్యవహారానికి సంబంధించి తనకు పూర్తిస్థాయిలో వర్క్ ఆర్డర్, అన్ని అనుమతులు ఉన్నాయని దీంతో తమ నియోజకవర్గ పరిధిలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారానికి సరఫరా చేసేందుకు తనకు అనుమతి అందించాలని పోలీసు ఉన్నతాధికారులకు తాను విన్నవించానని తెలిపారు. వీటికి సంబంధించి ఇంటిలిజెన్స్ డిజి, రాష్ట్ర డిజిపి, కర్నూలు అనంతపురం డిఐజి, అనంతపురం కడప ఎస్పీలు, అనంతపురం, జమ్మలమడుగు డిఎస్పి జమ్మలమడుగు డిఎస్పి లకు తాను రాతపూర్వకంగా ఫిర్యాదులు అందించానని తెలిపారు. కానీ వారు ఏ మాత్రం స్పందన లేకుండా వ్యవహరించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ అంశానికి సంబంధించి జెన్కో అధికారులకు కూడా ఈ అంశంలో తనకు న్యాయం చేయాలని కోరానన్నారు. వారు కూడా స్పందించలేదన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ తన నియోజకవర్గ పరిధిలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ కు తన ద్వారా పంపిణీ చేయాల్సిన సరుకును రవాణా చేయకపోవడంపై ఆయన తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. తాను నిస్సహాయుడిగా మారినని ఆవేదనను వ్యక్తం చేశారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ తాను ఈ అంశంపై న్యాయపరమైన పోరాటాన్ని చేస్తానన్నారు. ఎంతటి వరకైనా వెళ్లి సాధించుకుంటానని తెలిపారు. కేవలం తన నియోజకవర్గంలోని ప్రజల ఆకాంక్ష తన కుటుంబం సభ్యుల ఆవేదనతోనే తాను అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యానికి క్షమాపణ చెబుతున్నానని తెలిపారు. అయితే ఈ అంశంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ వదిలే ప్రసక్తి లేదని న్యాయపోరాటం చేస్తానన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు కల్పించుకొని సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను.

# పవన్ కళ్యాణ్ కింగ్ మేకర్...

### బ్రోకర్ పనులు చేసే మాధవ్ నీకేం తెలుస్తుంది పవన్ కళ్యాణ్ గురించి.. : జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బ్రోకర్ పనులు చేసే గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి. 100 శాతం స్ట్రైక్ రేట్ తో గెలిచి కూటమి ప్రభుత్వ స్థాపనలో కింగ్ మేకర్ గా నిలిచిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే స్థాయి గోరంట్ల మాధవ్ కు లేదని జనసేన నగర కార్యదర్శి కె. విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం వైసీపీ చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో గోరంట్ల మాధవ్ పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ట్రూ అప్ చార్జీలు పెంచే విధంగా గత రెండేళ్ల క్రితం అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి చేసిన పాపమే నేడు ప్రజల పాలిట శాపంగా మారిందన్న విషయం అందరికీ తెలుసు అన్నారు. జగన్ సూపర్ అని మాధవ్ సెల్ఫ్ డబ్బా కొడుతుంటే.. జగన్ సూపర్ కాదు ఆయన పాలనలో ఆంధ్రప్రదేశ్ పాపర్ పట్టిందని ఐదు కోట్ల ఆంధ్రులు గడిచిన ఎన్నికల్లో స్పష్టమైన తీర్పు ఇచ్చి ఇంటికి పంపినా.. ఈ గిటార్ మాధవ్ కు బుద్ధి రాలేదన్నారు. మరోసారి పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే జన సైనికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని విశ్వనాథ్ హెచ్చరించారు.

# 10 మంది గంజాయి ముఠా అరెస్టు

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం, గౌస్ మొహిద్దీన్ ఏ తొత్తి, వయస్సు 21 సం., నూజ కాలనీ, అనంతపురం, ఎర్రోళ్ల జశ్వంత్ ఏ బిట్టు, వయస్సు 21 సం., ఎర్రనేలకొట్టాల, అనంతపురం, కడవకల్లు మురళీధర్ ఏ చింటు, వయస్సు 26 సం., లెక్చరర్స్ కాలనీ, అనంతపురం, షేక్ మహమ్మద్ గౌస్ ఏ పిట్టు, వయస్సు 26 సం., ఉమానగర్, అనంతపురం, ఒక మైనర్, మామిళ్ల రాజేష్ కుమార్, 26 సం., తొగటవీధి, ధర్మవరం, శ్రీసత్యసాయి జిల్లా, కట్టుబడి మురళి, 30 సం., పార్థసారథి నగర్, ధర్మవరం, శ్రీసత్యసాయి జిల్లా, వన్నం తేజ స్వరూప్ , వయస్సు 19 సం., ఉమానగర్, అనంతపురం, వెంకటేష్, వయస్సు 24 సం., నీరుగంటి వీధి, అనంతపురం. ప్రస్తుతం అరెస్టయిన 10 మందిలో తాడిపత్రి సయ్యద్ మహమ్మద్ నవాజ్ ముఖ్యుడు. ఇతను గంజాయి విక్రేత. మహారాష్ట్రలోని సోలాపూర్, కురువాడి రైల్వే స్టేషన్ల పరిసరాలలో కొనుగోలు చేయడం... అక్కడి నుంచి రైళ్లలో అక్రమంగా తరలించి అనంతపురం, శివారు ప్రాంతాలలో గంజాయి సేవకులు, వ్యసనపరులైన విద్యార్థులకు అధిక ధరలతో విక్రయించేవాడు. ఈక్రమంలో మిగితా 09 మంది నిందితులు కూడా ఇతనికి పరిచయమయ్యారు. ఇలా... కొన్నాళ్లు గడిచాక ఈ తొమ్మిది మంది కూడా వినియోగదారుల నుంచి విక్రేతలుగా మారారు. ఈ 10 మంది ముఠాలో వెంకటేష్ పై ఇదివరకే అనంతపురం ఒన్ టౌన్ పోలీసు స్టేషన్లో గంజాయి కేసు ఉంది. ఈ 10 మంది కూడా గంజాయి ముఠాగా ఏర్పడ్డారు. వీరిలో ముగ్గురు సరుకు తీసుకురావడం... ఆ సరుకును భాగాలుగా చేసుకుని అనంతపురం నగర శివారు ప్రదేశాలలో విక్రయించేవారు. ఇలా... ఎవరి లాభం వారిది. మహారాష్ట్రలోని సోలాపూర్, కురువాడి రైల్వే స్టేషన్ల పరిసరాలలో కిలో గంజాయి రూ.15 వేలకు



కొనుగోలు చేస్తారు. ఇక్కడికి అక్రమంగా తీసుకొచ్చాక 06 గ్రాముల పొట్లాలుగా ప్యాక్ చేసుకుని ఒక్కోటి రూ 500 ప్రకారం విక్రయిస్తున్నారు. కిలో గంజాయిని రూ . 83,000/- అమ్ముకుంటున్నట్లు విచారణలో వెల్లడయ్యింది బుక్కరాయ సముద్రం సి.ఐ కరుణాకర్, ఇన్చార్జి సి.ఐ హేమంత్ కుమార్ , టాస్క్ ఫోర్స్ ఎస్సై రాజశేఖర్ రెడ్డిలకు అందిన సమాచారంతో ఈ ముఠాను అరెస్టు చేసి 4,270 గ్రాముల గంజాయి, 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సేవించినట్లు ఎవరికీ అనుమానం రాకుండా ఉండేలా ఈ ముఠా సరఫరా చేస్తున్న గంజాయితో పాటు సేవించేందుకు ఖాళీ ఓసిలు, మౌత్ ఫ్రెషనర్స్, కళ్లు ఎర్రబడకుండా ఉండేందుకు వాడుతున్న ఐ డ్రాప్స్ ను సీజ్ చేశారు. ఈ ముఠాలోని మైనర్ ను సీడబ్ల్యుసీ ముందు హాజరు పరచనున్నారు.

### మత్తు పదార్థాల జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోకండి - జిల్లా ఎస్పీ

గంజాయి, తదితర మాదకద్రవ్యాలకు బానిసలై కొంత మంది యువత తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని... క్షణకాలం ఆనందం కోసం నూరేళ్ల జీవితంలోని వెలుగును దూరం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ సూచించారు. అక్రమ మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎవరైనా గంజాయి, మాదకద్రవ్యాలు విక్రయిస్తుంటే ఉంటే వెంటనే ట్రోల్ ఫ్రీ నెంబర్ 1972 కు లేదా డయల్ 100/112 కు తెలియజేయాలని ఎస్పీ కోరారు.

# అంకంపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు

### సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోండి - తహశీల్దార్ షర్మిల



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : గ్రామాలలో భూ సమస్యల పరిస్కారం కోసం రాష్ట్ర టీడీపీ ప్రభుత్వం రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సి షర్మిల పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంకంపల్లి గ్రామంలో తహసీల్దార్ సి షర్మిల అధ్యక్షత రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ముందుగా సీఎం చంద్రబాబు నాయుడు సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు రైతులు ప్రజలు హాజరయ్యా రు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శిస్తుందని, ఈ రెవెన్యూ సదస్సులో తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలను భూ యజమానులు అధికారుల దృష్టికి తీసుకురావచ్చని, అధికారులు నిర్దేశిం చిన సమయంలో గా దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని, భూ కొలతలు తేడాలు, సర్వే నంబర్లు తేడాలు, సర్వే నంబర్ లో మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్య, భూ విస్తీర్ణంలో తేడాలు, రీసర్వే రికార్డులలో నమోదైన తప్పులు, అసైన్డ్, చుక్కల భూములు వంటి వాటిపై వినుతులు తీసుకొని పరిష్కారం చూపుతామని, రెవెన్యూ సదస్సు లో గ్రామానికి సంబంధించిన భూ సమస్యల పరిష్కరించమని2 అర్జీలు వచ్చాయని వాటికి పరిష్కారం చూపుతామని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ బిటి ఎర్రి స్వామి, విలేజ్ సర్వేయర్ ఈశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి జగదీష్, టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వీఆర్ఏలు గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కూడేరులో రెవెన్యూ సదస్సులు

### భూ సమస్యల పరిష్కారానికి రైతులకు ఇది సరైన వేదిక

### ఇంచార్జ్ తహశీల్దార్ మహబూబ్ బాషా



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరులో రెవెన్యూ భూ సదస్సులు కూడేరు సచివాలయం దగ్గర నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ మహబూబ్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు, గ్రామస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోంది అని, ఈ సదస్సులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. భువిస్తీర్ణం కొలతలలో మార్పులు, మ్యుటేషన్, చుక్కల భూములు, భూ రస్తాలు, కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు, వివిధ రకాల సమస్యలపై వచ్చిన ప్రతి అర్జీలను ఆన్లైన్లో పొందుపరుస్తూ పరిష్కారానికి వీలైన అర్జీలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

# అంతర్రాష్ట్ర కురాష్ పోటిల్లో కూడేరు కేజీబీవీ విద్యార్థులకు బంగారు పథకాలు



కూడేరు, మేజర్ న్యూస్ : స్థానిక మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల యందు విద్యార్థినిలు 68వ స్కూల్ గేమ్స్ లో భాగంగా అండర్ 14, 17, 18 అంతర్రాష్ట్ర కురాష్ పోటీలు రైల్వేకోడూరు జూనియర్ కళాశాలలో ఈ నెలలో 26, 27న జరిగాయి. ఈ పోటీల్లో అనంతపురం జిల్లా కూడేరు మండలంలోని కేజీబీవీ పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థినిలు ఎనిమిది మొదటి స్థానాల్లో గెలుపొంది బంగారు పథకాల్ని కైవసం చేసుకున్నారు. ఈ విద్యార్థులంతా చత్తీస్ ఘడ్ లోని రాయపూర్‌లో 2నుంచి 6వరకు జనవరి 2025లో జరగబోయే జాతీయ స్థాయి పోటిల్లో ఎంపికయ్యారని కేజీబీవీ పాఠశాల ఎస్ఓ ఉమాదేవి, పిఈటీ అంజనీ బాయి, పాఠశాల టీచర్లు విలేకరులకు తెలిపారు.

# వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### రంగులపూల అలంకరణలో కనువిందుగా వీరభద్రుడు



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పి వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనేక మంది భక్తులు కొంగు బంగారంగా కొలిచే వీరభద్ర స్వామి ఆలయంలో కర్ణాటకకు చెందిన వందలాది మంది భక్తులు శుక్రవారం ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా గణపతిహోమం, కుంకుమార్చనతో మొదలైన ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో స్వామివారి అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఆలయం ప్రాంగణంలో స్వామివారిని ఊరేగించిన భక్తులు తీర్థప్రసాదాలు, ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు స్వామి వారికి పూలు, ఫలహారాలు కొబ్బరికాయలు సమర్పించి వారి మొక్కుబడులు తీర్చుకున్నారు.

## జిల్లాలో 20వేల టన్నుల ధాన్యం సేకరణకు ఆదేశాలివ్వండి

**ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కాలవ వినతి**



**రాయదుర్గం ,మేజర్ న్యూస్:** అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో నిత్యం అనేక ఒత్తిళ్ల మధ్య రైతులు పంటలు పండిస్తున్నారని , మార్కెట్లో మంచి ధర లభించనప్పుడు ప్రభుత్వమే ఆదుకొంటుందన్న అన్నదాతల విశ్వాసానికి అనుగుణంగా చర్యలుండాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. దాన్యం సేకరణలో జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై శుక్రవారం ఎమ్మెల్యే కాలవ ముఖ్యమంత్రికి లేఖ పంపారు. ఈ ఏడాది కనీసం 20వేల మెట్రిక్ టన్నుల దాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిత్యం రైతు సంక్షేమం గురించి ఆలోచించే సీఎం కష్టకాలంలో వారికి మద్దతుగా నిలుస్తుండటం ఎంతో సంతోషకరమన్నారు. మద్దతు ధర చెల్లించి రాష్ట్రంలో ధాన్యం సేకరణకు అనుమతి ఇవ్వటమే కాకుండా, కొనుగోలు చేసిన 48 గంటల్లోనే సంబంధిత రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా డబ్బు జమ చేస్తుండటంతో రైతన్నల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. అయితే, జిల్లాలో ఇప్పటిదాకా 7,500 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు మాత్రమే సివిల్ సప్లై అధికారులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. జిల్లాలో ఈ ఏడాది సుమారు 37,500 మెట్రిక్ టన్నుల దాన్యాన్ని ఉత్పత్తి చేశారన్నారు. అందులో 80 శాతం రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని కనేకల్లు, బొమ్మనహాల్ మండలాల్లోనే రైతులు పండిస్తున్నారన్నారు. రైతులందరికీ ప్రయోజనం చేకూరేలా ప్రస్తుతం సేకరిస్తున్న 7,500 టన్నులతో పాటు అదనంగా మరో 12,500 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వినతి పత్రం లో ముఖ్యమంత్రి ని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తే సహించం..

**గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి..**

**విద్యుత్ చార్జీల పెంపు పాపం ముమ్మాటికి వైసిపిదే**

**జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ని విమర్శించే నైతికత గోరంట్ల మాధవ్ కు లేదని, మరోసారి మా అధినేత పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్ హెచ్చరించారు. శుక్రవారం వైసిపి ఆందోళన కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మాధవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యుత్ చార్జీల పెంపు పాపం ముమ్మాటికి వైసీపీ దే అన్నారు. రెండేళ్ల క్రితమే విద్యుత్ చార్జీలు పెంచే విధంగా అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. వైసిపిని ఏనాడో ప్రజలు మరిచిపోయారని, ఇక గోరంట్ల మాధవ్ ను పట్టించుకునే పరిస్థితుల్లో వైసిపి కూడా లేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడే చిత్తశుద్ధి కలిగిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తే జన సైనికుల ప్రతిఘటన తప్పదని టీసీ వరుణ్ హెచ్చరించారు.

## క్లినిక్‌ను ప్రారంభిస్తున్న కాలవ భరత్



**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలోని శాంతినగర్ ఏరియాలో ద్వారకామాయి క్లినిక్ ను కాలువ భరత్ హాజరై నూతనంగా ప్రారంభించడం జరిగింది. మా ఆసుపత్రిలో డాక్టర్ ఫిజియోథెరపీ మరియు జనరల్ అన్ని రకాల మైన వ్యాధులకు చూడడం జరుగుతుందని ద్వారకామాయి యజమాని పశుపతి నాథరెడ్డి తెలియజేశారు. ఈ మంజునాథ గౌడ్, పూలకుంట డాక్టర్ సురేష్ (గానిగేరి) ఇతరులు పాల్గొన్నారు.

**ఎప్పుడైనా వస్తా.. ఎప్పుడైనా వెళ్తా..**

## అంతా నా ఇష్టం

### స్టాక్ పాయింట్‌లో రెవెన్యూ అధికారి తతంగం

**ఉదయం 11:45కి వస్తు సాయంత్రం 4గంటలకి వెళ్తూ నిత్యం ఇదే తంతు**

**అడిగే వారు లేకపోవడంతో విధుల్లో అలసత్వం**

**తూకం వేయకుండానే రేషన్ బస్తాలను రేషన్ దుకాణాలకు తరలింపు**

**బస్తాలలో బియ్యం తక్కువగా వస్తున్నాయంటూ డబ్బాలు పెట్టి వేస్తున్న రేషన్ డీలర్లు**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కార్యాలయాలకు ఉదయం 10 గంటలకు వచ్చి సాయంత్రం 5 గంటల వరకు ఉంటూ పని ఉన్నా లేకున్నా సమయపాలన పాటిస్తూ విధులు నిర్వర్తించే అధికారులను చూసి ఉంటాం. కానీ కొందరు అధికారులు మాత్రం పట్టించుకునే వారు లేకపోవడంతో దానికి పూర్తిగా వ్యతిరేకంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నారని చెప్పవచ్చు.

**ఆ అధికారి సమయపాలన పాటిస్తే ఒట్టు :**



గుంతకల్లు పట్టణంలోనే మార్కెట్ యార్డులో రెవెన్యూ సరుకులకు సంబంధించిన స్టాక్ పాయింట్ ఉంది. అక్కడకు ఒక రెవిన్యూ అధికారి ఆర్ఐను ప్రభుత్వం నియమించింది. అయితే అక్కడ గతంలో ఉండే అధికారులు గుంతకల్ పట్టణంలోనే ఉండటంతో సమయపాలన పాటిస్తూ ఉండేవారు. కానీ ప్రస్తుతం ఉండే ఆర్ఐ మహబూబ్ బాషా నిత్యం అనంతపురం నుంచి గుంతకల్ కు వస్తూ పోతు ఉన్నాడు. ప్రతిరోజు ఉదయం అనంతపురం నుంచి గుంతకల్లుకు ఉండేటువంటి డెమో ట్రైన్ కు వస్తున్నాడు అది గుంటకల్ కు 11:30 నిమిషాలకు వస్తుంది. అదేవిధంగా సాయంత్రం 4 గంటలకు గుంతకల్లు నుంచి అనంతపురం మీదుగా ఉండే హిందూపురం డెమో ట్రైన్ కు వెళ్తున్నాడు. ఈ అధికారిని ఇదేమిటని అడిగే నాదుడే కరువయ్యారు. ఇంకా ఎవరైనా ప్రశ్నిస్తే అక్కడ ఉండేటువంటి సిబ్బంది అన్ని పనులు చూసుకుంటారని సమాధానం ఇస్తున్నాడు.

**తూకాలు వేయకుండానే బస్తాలు సరఫరా**

రేపటి సంవత్సరం జనవరి నెలకు సంబంధించిన రేషన్ సరఫరా కోసం బియ్యం 6440, చక్కెర 350, కందిబ్యాళ్లు 140 జొన్నలు 550 క్వింటాళ్లు కొద్ది రోజుల కిందట స్టాక్ పాయింట్ కు వచ్చాయి. వాటిని ప్రస్తుతం రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. అయితే ప్రతి బస్తాను తూకం వేసి డీలర్లకు కేటాయించిన బస్తాలను ఇవ్వాల్సిన రెవెన్యూ అధికారి తూకాలు వేయకుండానే ఇస్తున్నాడు. దాంతో ప్రతి బస్తాకు 50 కేజీలు రాకుండా తూకాలు తక్కువగా వస్తున్నాయని డీలర్లు డబ్బాలు పెట్టి రేషన్ ను ప్రజలకు అందజేస్తున్నారు. కొందరు అధికారుల నిర్లక్ష్యంతో మోసపోతున్నామని ప్రజలు మండిపడుతున్నారు.

**అక్కడ సిబ్బందే అంతా చూసుకుంటారు**

**- మహబూబ్ బాషా, స్టాక్ పాయింట్ ఆర్ఐ**

ఈ విషయంపై స్టాక్ పాయింట్ లో ఉండే ఆర్ఐ ను అడగగా నేను సమయపాలన పాటించకున్నా అక్కడ ఉండేటువంటి సిబ్బంది అన్ని పనులు చూసుకుంటారని. పని అయిపోయిన వెంటనే ఇంటికి వెళ్తానని అన్నారు. అదేవిధంగా కొందరు డీలర్లు చెప్పడంతోనే తూకాలు వేయకుండా బస్తాలను అంద చేస్తున్నామని చెప్పారు.

## ప్రజలను నమ్మించి మోసం చేయడం చంద్రబాబుకు అలవాటే

▸▸ మొదటి పేజీ తరువాయి






అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో సూపర్ సిక్స్ పేరుతో మభ్యపెట్టారని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. గత ఎన్నికలకు ముందు కరెంట్ చార్జీలను పెంచను.. తగ్గిస్తానని చెప్పిన చంద్రబాబు.. ఆరు నెలల్లోనే ఏకంగా రూ.15,485 కోట్ల భారాన్ని మోపారన్నారు. చంద్రబాబు పాలన.. చంద్రబాదుడు పాలనగా మారిందని విమర్శిం చారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని, ఆదాయ మార్గాలు కూడా లేకపోవడంతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు. పెంచిన కరెంట్ చార్జీలు ప్రజలపై పెనుభారంగా మారుతున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పిన 'బాబు ష్యూరిటీ–భవిష్యత్ గ్యారంటీ' ఏమో గానీ ఇప్పుడు 'బాబు ష్యూరిటీ.. బాదుడు గ్యారంటీ'గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని చంద్రబా బు చెప్పారని, దానర్థం పేదలపై రూ.15 వేల కోట్ల కరెంట్ చార్జీల భారం మోపడమా? అని ప్రశ్నించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణం కరెంట్ చార్జీల పెంపును ఉపసంహరిం చుకోవాలని అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను కొనసాగించాలన్నారు. వ్యవసాయ పంపు సీట్లకు కనెక్షన్లను పెండింగ్ లేకుండా వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్‌కు మార్‌కు వినతిపత్రం అందజేశారు. వైసిపి రాష్ట్ర నాయకులు అనంత చంద్ర రెడ్డి మాట్లాడుతూ కూటమి పార్టీల నేతృత్వంలోని చంద్రబాబు ప్రభుత్వంపై ఆరు నెలల పాలనలోనే రాష్ట్ర ప్రజలలో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో అనేక మోసపూరిత హామీలను గుప్పించి ఇంతవరకు కేవలం పింఛన్లు మాత్రమే పెంచి మిగిలిన హామీలన్నిటిని గాలికి వదిలేసారని ధ్వజమెత్తారు. రైతులకు పెట్టుబడి సాయం రూ. 20,000 ఇంతవరకు ఇవ్వలేదని, రైతులను ఆదుకునేలా ఎలాంటి చర్యలు తీసుకోలేదని అనంత చంద్రారెడ్డి ధ్వజమెత్తారు. చంద్రబాబు మోసపూరిత, అబద్దాల మాటలు, హామీలను ప్రజలందరూ గమనిస్తున్నారని, ప్రజలకు మెరుగైన సంక్షేమ పాలన అందించడంలో చంద్రబాబుకు చేతకావడం లేదని ఆయన ధ్వజమెత్తారు. సీఎం జగన్ ఐదేళ్ల అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే చేర్చారని, వేలకోట్ల రూపాయలు ప్రజల ఖాతాల్లోకి నేరుగా జమ చేశారని కొనియాడారు.

**మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి**

దేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతికి వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళి అర్పించారు. విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ చేపట్టిన ర్యాలీకి ముందు బ్రహ్మం గారి గుడి సమీపంలో డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ దేశం ఓ మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని తెలిపారు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే ఉపాధి హామీ పథకం రూపుదిద్దుకుందని, శింగనమల నియోజకవర్గం బండ్లపల్లిలో ఈ పథకం ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా సామాన్యుడి చేతిలో పాశుపతాస్త్రంగా మారిన సమాచార హక్కు చట్టం కూడా మన్మోహన్ సింగ్ హయాంలోనే వచ్చిందని గుర్తు చేశారు. ఆయన మరణం దేశానికి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ ర్పన్ బోయగిరి జమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు అనంత చంద్రారెడ్డి, జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్, నాయకులు పామిడి వీరాంజనేయులు, సాకే చంద్ర, చింత సోమశేఖర్ రెడ్డి, గుజ్జల లక్ష్మణ్, తో పాటు పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షష్టిపూర్తి దంపతులచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సాయి ట్రస్ట్ ఆధ్వ ర్యంలో స్థానిక శ్రీ7 కన్వెన్షన్ హాల్ లో 170 దంపతులకు సాముహిక షష్టిపూర్తి కార్యక్రమం నిర్వ హించిన విషయం విదితమే. హిం దూ సంప్రదా యంలో పెళ్లి కానీ లేదా ఇతర శుభకార్యం జరిగిన వెంటనే సత్యనారాయణ స్వామి వ్రతం చేసేటువంటి ఆనవాయితీ, సంప్రదాయం కొనసాగుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక అశోక్ నగర్ లోని సత్యనారాయణ స్వామి దేవాలయం కమిటీ ని సంప్రదించి వారి సహ కారంతో ఈ దంపతులందరిచే ఈరోజు సాముహిక సత్యనారాయణ స్వామి వ్రతం ఏర్పా టు చేసామని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దంపతులం దరూ పాల్గొని సాంప్రదాయ పద్దతిలో శాస్త్రోక్తంగా సత్యనారాయణ నిర్వహిం చారు. అనంతరం పాల్గొన్న భక్తులందరికీ నారాయణ సేవ కార్యక్రమం నిర్వహించమని ఈ కార్యక్రమానికి సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాతృమూర్తి రుక్మిణి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ అధ్యక్షులు అంబటి ఫణిరాజ్, సాయి ట్రస్ట్ సభ్యులు పద్మలత, నారాయణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాల్లో ఎస్సీ కుల వివరాల జాబితా

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా 35 గ్రామ సచివాలయాల్లోని నోటీస్ బోర్డుల్లో ఎస్సీ కుల వివరాల జాబితా ఈనెల 26 తేదీ నుండి ప్రదర్శించడం జరిగిందని, ఎస్సీ కుల సభ్యులందరూ సచివాలయాలకు వెళ్లి జాబితాను సరిచేసుకుని ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 26 నుండి 31వ తేదీ లోపు సచివాలయంలోని పంచాయతీ కార్యదర్శి, లేదా వీఆర్వో గాని తెలియజేయాలని అనంతపురం రూరల్ ఎంపీడీవో దివాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : తహాశీల్దార్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం రూరల్ మండలం తహశీల్దార్ మోహన్ కుమార్ సూచించారు. శుక్రవారం అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెవిన్యూ సదస్సు తహశీల్దార్ మోహన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతుల పొలాలకు సంబంధించిన రస్తాలు, హద్దులు, ఆన్లైన్ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు గ్రామాలలోని నిర్వహిస్తుందని, ప్రజలందరూ ఈ సదస్సులలో అర్జీలు ఇస్తే వాటిని పరిశీలించి తమ పరిధిలో పరిష్కారమయ్యే వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలను కోర్టులోనే పరిష్కరించుకోవాలని తహసీల్దార్ తెలిపారు. అనంతరం భూ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. భూ సమస్యలపై 30 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ , గ్రామ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, దేవదాయ శాఖ అధికారి, వీఆర్వో రమేష్, సర్వేయర్, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై న్యాయవాదులు సంతాపం



కదిరి, మేజర్ న్యూస్: భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతిపై శుక్రవారం కదిరి పట్టణంలోని బార్ అసోసియేషన్ లో న్యాయవాదులు సంతాపం వ్యక్తం చేశారు. మన్మోహన్ సింగ్ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా పనిచేశారని, పీవీ నరసింహారావు తో కలిసి దేశం ఆర్థిక సంక్షోభం లో ఉన్నప్పుడు ఆయన చేపట్టిన సంస్కరణలు తో దేశం ఆర్థిక అభివృద్ధి చెందిందని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనో ధైర్యం దేవుడు ప్రసాదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి బాధాకరం..

**– మాజీ మంత్రి రఘువీరారెడ్డి**



రొళ్ల మేజర్ న్యూస్:మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతిపై మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మన్మోహన్ సింగ్ మరణ వార్త నన్ను తీవ్రంగా కలచివేసిందంటూ రఘువీరారెడ్డి తెలియజేశారు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఆయన సేవలు చిరస్మరణీయమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆయన తెలియజేశారు.

# 30 నుంచి పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు

**– ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** దేహదారుఢ్య పరీక్షలు జరిగే స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానాన్ని సందర్శించి ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులకు ఈనెల 30 నుండీ జనవరి 17 వరకు స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో పరీక్షలు నిర్వహణ అత్యంత పకడ్బందీగా ఉండాలని తెలిపారు. పురుష అభ్యర్థులు 5242, మహిళా అభ్యర్థులు 1237 మొత్తం కలిపి 6,479 మంది హాజరవుతారని తెలిపారు. ఎలాంటి అవరోధాలు లేకుండా పూర్తి పారదర్శకంగా నిర్వహిం చేలా ఏర్పాట్లుండాలి. హై స్పీడ్ ఇంటర్నెట్, అడ్వాన్స్ సిస్టమ్స్ , ప్రింటర్స్ ను సమకూర్చుకొని వెరిఫికేషన్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా చూసుకోవాలని సూచనలు చేశారు. నియామక ప్రక్రియ యావత్తు సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో జరిగేలా చర్యలుండాలి. జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా (ఏ.ఆర్), అనంతపురం



డీఎస్పీ శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి రఘురాం నాయక్, సంబంధిత రిక్రూట్మెంట్ విభాగం క్లర్క్ నందకుమార్, సి.ఐ లు కనుమూరి సాయినాథ్, జయపాల్ రెడ్డి, ఆర్ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, మధు, పలువురు జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, ఐ.టి కోర్ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డైట్ బిల్లుల కోసం ఎదురు చూపులు..

- అప్పులు చేసి మెను అమలు చేస్తున్న హాస్టల్ వార్డెన్లు
- ఏడాదిలో జనవరి నుండి జూన్ వరకు ఒకసారి మాత్రమే డైట్ బిల్లులు విడుదల
- జూలై నుండి ఇప్పటివరకు ఎస్సీ,బీసీ హాస్టళ్లకు డైట్ బిల్లుల పెండింగ్
- ఎస్టీ హాస్టళ్ల వార్డెన్లకు నవంబర్ వరకు డైట్ బిల్లులు జమ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సంక్షే మ హాస్టళ్ల విద్యార్థులకు ప్రతి నెల చెల్లించాల్సిన డైట్ బిల్లులు ఐదునెలలు గడుస్తున్నా మంజూ రు కాకపోవడంతో జిల్లాలో హాస్టళ్ల వార్డెన్లు భారమైన అప్పులు చేసి విద్యార్థులకు ప్రభుత్వ మెను ప్రకారం ఆహారం అందిస్తూ కాలం నెట్టుకొస్తున్నారు. ఓ వైపు ప్రభుత్వం ఉద్యోగం కాపాడుకోవాలి.. మరో వైపు బిల్లులు రాలేదని మెను అమలు చేయకపోతే ఉన్నతాధికారులు ఎక్కడ చర్యలు తీసుకుంటారోనని వార్డెన్లు సతమవుతూ విధులు నిర్వహిస్తున్నారు. అనంత పురము జిల్లాలో ఎస్సీ హాస్టళ్లు 54, ఎస్టీ హాస్టళ్లు 4, బీసీ హాస్టళ్లు 58 ఉన్నాయి. ఈ మూడు సంక్షేమ హాస్టల్లో దాదాపు 17వేల మంది గ్రామీ ణ పేద విద్యార్థులు వసతి పొందుతూ చదువు తున్నారు. జిల్లాలో ఏ మండలంలోని ప్రభుత్వ హాస్టల్లో అయిన కనీసం 50 మంది నుంచి 120 మంది వరకు విద్యార్థిని, విద్యార్థులు వసతి పొందుతూ చదువుకుం టున్నారు. ప్రభుత్వ మెను ప్రకారం ప్రతి విద్యార్థికి ప్రతి రోజూ ఉదయం టిఫిన్, రాత్రి భోజనం అందించాలి. ఆదివారం మధ్యాహ్నం చికెన్ బిర్యానీ అందించాలి. హాస్టల్లో నెల రోజుల పాటు విద్యార్థులకు భోజనం అందించాలంటే.. ఎంతో వ్యయప్ర యస, ఖర్చుతో కూడుకున్నది. ప్రభుత్వం హాస్టల్కు ఒక నెల డైట్ బిల్లు జమ కాకపోయినా.. రెండవ నెలలో వార్డెన్ తన జీతం డబ్బులు ఖర్చు పెట్టి విద్యార్థులకు మెను అమలు చేస్తున్నారు. అలాంటిది మూడవ, నాలుగు, ఐదు నెలలు అయినా డైట్ బిల్లులు జమ కాకపోవడంతో వార్డెన్ల



బాధలు వర్ణతీతంగా మారాయి. హాస్టల్ నిర్వహణ కోసం జిల్లాలోని వార్డెన్లు బయట వ్యక్తుల నుంచి అప్పులు తెచ్చి మెను అమలు చేస్తున్నారు. హాస్టల్కు కూరగాయాలు, పాలు, చికెన్, తదితర నిత్యవసర వస్తువులను ఇచ్చే వ్యాపారులు, దుకాణదారులు కూడా నెలల తరబడి బిల్లు కట్టకపోవడతో సరుకులు ఇవ్వకుండా నిలిపివేస్తున్నారు. వార్డెన్లు చేసేదేమి లేక అప్పు తీసుకువచ్చిన డబ్బును దుకాణదారులకు చెల్లించి సరుకులు తీసుకెళ్లుతూ విద్యార్థుల కడుపు నింపుతూ చేసేదేమి లేక... డైట్ బిల్లులు కోసం ఎదురుచూస్తున్నారు.

**ఏడాదిలో జనవరి నుండి జూన్ వరకు ఒకసారి మాత్రమే డైట్ బిల్లులు విడుదల**

ఈ సంవత్సరంలో (2024)లో కేవలం జనవరి నుండి జూన్ వరకు ఒకసారి మాత్రమే జిల్లాలో ఎస్సీ,బీసీ సంక్షేమ హాస్టళ్లకు డైట్ బిల్లులు విడుదలయ్యాయి. ఎస్టీ హాస్టళ్లకు మాత్రం ఈ ఏడాదిలో జూన్తో పాటు జూలై నుండి నవంబర్ వరకు డైట్ బిల్లులు ఇటివల జమ అయ్యాయి. ఎస్సీ, బీసీ హాస్టళ్లకు జూలై, ఆగష్టు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెల వరకు పెండింగ్లో ఉన్నాయి. మరో నాలుగు రోజులు గడిస్తే మొత్తం ఆరు నెలలు కూడా పూర్తవుతుంది. అయితే వార్డెన్లు పెండింగ్ డైట్ బిల్లులు గురించి ఆయా శాఖల సంక్షేమ అధికారుల ను అడిగితే మొన్నటి వరకు బడ్జెట్ విడుదల కాలేదని వరకు తెలియజేయగా.... ప్రస్తుతం బడ్జెట్ విడుదలైందని... సీఎఫ్ఎంఎస్లో బిల్లులు తీసుకోవడం లేదని తెలియజేస్తు న్నారు.

### సాంకేతిక సమస్యతో సీఎఫ్ఎంఎస్లో బిల్లులు తీసుకోవడం లేదు

**– ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి ఎస్సీ వెల్ఫేర్ డి.డి**



జిల్లాలో ఎస్సీ హాస్టల్స్కు సంబంధించిన జూలై నుండి నవంబర్ నెలలకు డైట్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. డైట్ బిల్లుల బడ్జెట్ ప్రభుత్వం విడుదల చేసింది. అయితే సీఎఫ్ఎంఎస్లో డైట్ బిల్లుల ఆప్ లోడ్ అప్షన్ లేకపోవడంతో బిల్లులు తీసుకోవడం లేదు. సాంకేతిక సమస్యతో ఆలస్యమవుతుంది. మరి కొన్ని రోజుల్లో సమస్య పరిష్కరమయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత డైట్ బిల్లులు జమ కావచ్చు.

### డైట్బిల్లులు సీఎఫ్ఎంఎస్లో ఆప్లోడ్ అవుతున్నాయి..

**– ఖుష్బు కొఠారి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ డి.డి**



జిల్లాలో బీసీ సంక్షేమ హాస్టళ్ల కు సంబంధించి డైట్ బిల్లులకు జూలై నుంచి నవంబర్ వరకు పెండింగ్లో ఉన్నాయి. ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయడంతో సీఎంఎఫ్ఎం ఎస్లో డైట్ బిల్లులు 27 నుంచే ఆప్లోడ్ అవుతున్నాయి. టోకన్లు కూడా జనరేట్ అవుతున్నాయి. త్వరలోనే పెండింగ్ డైట్ బిల్లులు జమ అవుతాయి.

# జననేతకు ఘన స్వాగతం పలికిన వైకాపా శ్రేణులు

**-దారి పొడువున సమస్యలను తెలుసుకున్న మాజీ సీఎం జగనన్న**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రోడ్డు మార్గాన బెంగుళూరుకు వెల్తున్న తరుణంలో మార్గ మధ్యన పెనుకొండ కృష్ణదేవరాయల సర్కిల్లో, సోమందేపల్లి వైఎస్సార్ సర్కిల్లో జననేత జగన్మోహన్ రెడ్డి కి వైయస్సార్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులకు అభివాదం చేస్తూ బాగున్నారా అంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయతంగా పలకరించుకుంటూ ముందుకు సాగారు. ఈ ప్రాంతంలో ప్రస్తుత ప్రభుత్వ విధి విధానాలు ఎలా జరుగుతున్నాయి. సమస్యల తమ దృష్టికి వచ్చిన వాటిని ఓపికతో వింటూ పరిష్కారానికి ప్రణాళికలను రూపొందించుకుందామంటూ అభయమిస్తూ ధైర్యాన్ని నింపారు. సర్కిల్ ప్రాంగణమంతా జన సందోహంతో కిటకిటలాడింది జగన్మోహన్ రెడ్డి వాహనంలో ఉషాశ్రీచరణ్ ప్రయణించారు. ఈ



సందర్భంగా వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిమంది ఉన్నారు.

## నియోజకవర్గ సమస్యలు జగన్ దృష్టికి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** బెంగళూరులోని జగనన్న నివాసం నందు ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో సోమందేపల్లి మండల నాయకులతో జగనన్నను మర్యాదపూర్వకంగా కలిసి పలు నియోజకవర్గ విషయాలు పై జగనన్న దృష్టికి తీసుకువెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, నాయకులు కార్యకర్తలు ఐక్యత, వీటన్నిటిని కలుపుకొని ముందుకు సాగాలని సూచించినట్టు తెలిసింది. ఈ సందర్భంగా సత్య సాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉష శ్రీ చరణ్‌తో పాటు, సోమందేపల్లి మండల జడ్పిటిసి డిసి అశోక్ కుమార్, మండల కన్వీనర్ గజేంద్ర, సోమందేపల్లి టౌన్ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, కొనతట్టు పల్లి సూర్య ప్రతాప్ రెడ్డి, చల్లపల్లి జితేందర్ రెడ్డి, గుడిపల్లి కళ్యాణ్, మండ్లి శ్రీరాములు, తుంగోడు అభిషేక రెడ్డి, ఈడిగ శివప్రసాద్, బ్రాహ్మణపల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి మన్మోహన్ సింగ్‌కు

### ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మన దేశ మాజీ ప్రధాని మోహన్ సింగ్ భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టి సంస్కరణల రూప కల్పనగా ఒక మంచి నాయకుడి కోల్పోయామంటూ ఆయన గత కొద్దికా లం నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం బాధాకరమని ఆయనకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబానికి వ్యక్తపరుస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనాథరెడ్డి, మండల కన్వీనర్ గంగాధర్, వడ్డే వెంకటేష్, రాయప్ప, మంగళ వెంకటేష్, సంజీవరెడ్డి, గాజుల మారుతి తదితరులు ఉన్నారు.



## నేడు రామగిరిలో విద్యుత్ అంతరాయం..

**మండల విద్యుత్ అధికారి వెంకటేశ్వర్లు**

**రామగిరి మేజర్ న్యూస్:** నేడు రామగిరి లో విద్యుత్ అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని మండల ప్రజలు గమనించాలని ఆయన కోరారు. విద్యుత్ సబ్ స్టేషన్లలో మరమ్మత్తులు చేస్తున్న కారణంగా అసౌకర్యం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

## రామగిరి ఎంపీడీవోగా చంద్రమౌళి..

**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం నూతన అభివృద్ధి అధికారిగా చంద్రమౌళి శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ తాను కనేకల్ నుంచి వచ్చినట్టు తెలిపారు .అలాగే మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తానని ఆయన తెలిపారు.



## అనంతను బాల్య వివాహ రహిత జిల్లాగా చేద్దాం

**- సిడిపిఓ బిఎన్ శ్రీదేవి**




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అనంతను బాల్య వివాహరహిత జిల్లాగా చేద్దామని సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి తెలిపారు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మండల స్థాయి కిశోర వికాస శిక్షణ కార్యక్రమాన్ని సిడిపిఓ శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో లక్ష్మీనారాయణ, మండల విద్యాధికారి మల్లారెడ్డి, డాక్టర్ కార్తీక్ రెడ్డి, ఏసిడిపి ఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ వెంకటరమణ, సరోజమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్ల సురేఖ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు బాల్య కార్మికుల పై కిశోర వికాసం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూబడి మానేసిన ఆడపిల్లలను, కిశోర బాలికలను బడిలో చేర్పిస్తే బాల్య వివాహాలు కొంతవరకు నిరోధించే అవకాశం ఉందని, చదువుకొనే వయసులో పిల్లలను కార్మికులుగా మార్చరాదని వారు బడికి వెళ్లే విధంగా వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని లేదంటే వారికి నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించలని, వారిలో నైపుణ్యాన్ని పెంచి వారే స్వతగాజీవించాలా కృషి చేయాలన్నారు. గ్రామ స్థాయిలో ఎక్కడ బాల్య వివాహాలకు జరగకుండా ప్రతి ఒక్కరు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలు చేసుకుంటే ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని, బాలికలకు వారి తల్లిదండ్రులకు, అధికారులు అవగాహన కల్పించాలని, బాలికలలో నెలసరి జరిగే మార్పు రుతక్రమము, అనీమియా, పరిశుభ్రత పట్ల అవసరమైన సూచనలు ఇవ్వడంతో పాటు, బాలల హక్కుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, లింగ వివక్ష, సమతుల ఆహారం, ఆరోగ్యం, నాణ్యమైన విద్య, వ్యక్తిగత రుతు శ్రవ పరిశుభ్రత, లైంగిక వేధింపుల నుండి రక్షణ, మానవ అక్రమ రవాణా, ఆత్మ రక్షణ, నైపుణ్య ఉపాధి పట్ల కిశోర వికాస శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంకు వచ్చిన మహిళా పోలీసులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు.

## అంగన్వాడీ కేంద్రానికి స్వచ్ఛంద సంస్థ చేయూత

**ధర్మవరం మేజర్ న్యూస్:** అంగన్వాడీ కేంద్రాలనుప్లేస్కూలు మోడల్గా మార్చేందుకు తమసంస్థ సహాయ సహకారాలు అందిస్తోందని మిత్రహెలిస్టిక్ హెల్త్ సొసైటి చైర్మన్ లక్ష్మీరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివానగర్ 125 అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం ఎస్బిఐ పాన్ ఇండియా సీఎస్ ఆర్ యాక్టివిటీస్ సహకారంతో మిత్ర హేలిస్టిక్ హెల్సెసైట్ చైర్మన్ లక్ష్మీరెడ్డి అంగన్వాడీ కేంద్రాలకు ఆటవస్తువులు, బుక్స్, బాటిల్స్, టీవీ, రైస్ కుక్కర్ అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు ఆడుతూపాడుతూ విద్యను అందించేందుకు తమవంతు సహకారం అందిసా మన్నారు. సొసైటీ తరపున ఇప్పటివరకు రాష్ట్రంలోని 60 అంగన్వాడీ కేంద్రాలకు ఆటవస్తువులు, వివిద రకాలవస్తువులు అందించామన్నారు. అంగన్వాడీటీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## బంగారు ఆభరణాల దొంగ అరెస్టు

**-6తులాల బంగారు అభరణాలు స్వాధీనం**

**ధర్మవరం మేజర్ న్యూస్:**పట్టణంలో బంగారు అభరణాలను దొంగలించే దొంగను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 6 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ శ్రీనివాసులు, వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలి పారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం వన్టన్ పోలీసుస్టేషన్లో అరెస్టు వివరాలను డీఎస్పీ వెల్లడించారు. పట్టణంలోని కేతిరెడ్డికాలనీకి చెందిన సాకే నారాయణ పట్టణంలోని అంజుమన్ సర్కిల్లో నడుచుకుంటూ వెళ్తున్న మహిళలను మాయమాటలు చెప్పి వారి మెడలో ఉన్న బంగారు ఆభరణాలను అపహరించుకుని వెళ్లేవాడు. అదేవిధంగా లక్ష్మీచెన్నకేశవపురంలో ఓఇంటిలో తాళంపగలకొట్టి బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారన్నారు. వీటిపై కేసునమోదు చేసుకుని దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం లక్ష్మీచెన్నకేశవపురం సర్కిల్లో సాకే నారాయణ ఉన్నట్లు సమాచారం రావడంతో వన్టైన్ సీఐ నాగేంద్రప్రసాద్ సిబ్బంది శివకుమార్, భాస్కర్లతో కలిసి వెళ్లి అతన్ని అరెస్టు చేసి రూ.4.25 లక్షల విలువ చేసే 6తులాల అభరణాలనుస్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసు చేదించిన సీఐ, సిబ్బందిని అభినందించారు.



## ఘనంగా బీజేపీ ఇన్చార్జి జన్మదిన వేడుకలు

**ధర్మవరం మేజర్ న్యూస్ :** మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. బిజెపి టిడిపి జనసేన పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ధర్మవరం కళాజ్యోతి సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి నాయకులు డోలా రాజా రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హరీష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన సేవలను కొనియాడారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ వేడుకలు, స్వచ్ఛంద సేవలు, సామాజిక సేవల్లో హరీష్ బాబుకి ఉన్న కృషిని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా, జయహో, భారతీయ జనతా పార్టీ జెండాను ఎగురవేసి, ప్రజల కోసం మరిన్ని సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని నాయకులు తెలిపారు.



## పకడ్బందీగా వాహనాల తనిఖీ



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్న ఐపిఎస్ ఆదేశాలతో శుక్రవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపట్టిన జిల్లా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించారు. వాహనాల తనిఖీలు చేపట్టారు. రహదారి భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నారు. అక్రమ రవాణా జరగకుండా వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అదేవిధంగా హొటల్లు దాబాలను తనిఖీలు నిర్వహించారు.

# ముగిసిన అయ్యప్ప బ్రహ్మోత్సవాలు

## - స్వామి వారి శాంతి పూజలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఎం. కొత్తపల్లి బండ పై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానంలో శుక్రవారం స్వామి వారికి శాంతి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16 నుండి 24 వ తేది వరకు నవరాత్రి ఉత్సవాలు, 25వతేది స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. అనంతరం రెండు రోజులు స్వామివారికి చక్ర స్నానం,శాంతి పూజ లు భక్తిశ్రద్ధలతో నిర్వహించి, ధూప దీప నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆయన తెలిపారు. నేటితో బ్రహ్మోత్సవాలు ముగిశాయి అన్నారు. అయ్యప్ప స్వామి భక్తులకు పంచలోహ విగ్రహ దాత ముద్దల శ్రీనివాసులు సోదరి మారేపల్లి నరసమ్మ, శ్రీను కుటుంబ సభ్యు లతో కలిసి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారన్నారు. నిన్నటి రోజు గురువారం ఫోటో స్టూడియో పెద్ద హరి,చిన్న హరి కుటుంబ సభ్యులతో కలిసి 250 మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# గాండ్ల సంఘం నూతన కాలమాన పట్టిక ఆవిష్కరణ



నల్లమాడ, మేజర్ న్యూస్ : గాండ్ల సంఘం జిల్లా అధ్యక్షులు బి గంగప్ప ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు శుక్రవారం నల్లమాడ లో నూతన సంవత్సర కాలమాన పట్టికను 2025 ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాండ్ల కులస్తులు ఐక్యమత్యంగా ఉండి గతం మాదిరి కాకుండా ప్రస్తుత సమాజానికి అనుగుణంగా తమ పిల్లలను చదివించు కొని ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేసుకోవాలన్నారు. ఎవరు ఏ ఏ రంగంలో ఉన్న అందరూ ఏకతాటిపైకి వచ్చి కులం అభివృద్ధి కోసం పాటు పడదామని వివరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా గాండ్ల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జోగన్నగారి లక్ష్మయ్య,కార్యదర్శి గార్లదిన్నె మల్లికార్జున, కోశాధికారి పుట్టపర్తి నరసింహులు, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, మహిళా కన్వీనర్ రామ సుబ్బలమ్మ, యువజన నాయకులు జగదీష్, ప్రభాకర్, కే.లోకేష్ తదితరులు ఉన్నారు.

# సీఏ ఫైనల్ ఫలితాల్లో నల్లమాడ విద్యార్థిని ప్రతిభ



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గూడమేకల పల్లి గ్రామానికి చెందిన కాయల లక్ష్మయ్య నాయుడు, అరుణమ్మ లు దంపతుల కుమార్తె అనూష ఇటీవల సీఏ ఫైనల్ పరీక్షలు రాయడం జరిగింది. ఈ పరీక్షా ఫలితాలలో అనూష ఉత్తీర్ణత కావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభి లాషులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. తల్లి అరుణమ్మ గూడ మేకలపల్లి లోనే అంగన్వాడి టీచరుగా విధులు నిర్వహిస్తూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్న పట్టుదలతో వారిని చదివించి ఉన్న త స్థాయికి తీసుకువె ళ్లాలన్నా ఆకాంక్ష ను పిల్లలు తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవే ర్చడంతో తల్లి దండ్రుల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అనూష చదివింది కదిరి, నల్లమాడ తదితర ప్రాంతాల్లో విద్యనభ్యసించి గుంటూరులో మాస్టర్ మైండ్ కాలేజీలో సిఏ విద్యనభ్యసిస్తున్నారు. దీంతో ఉపాధ్యా యులు, మిత్ర బృందం అనూష కు అభినం దనలు తెలియజేశారు.

# శుద్ధ జల కేంద్రం ప్రారంభం

## - ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీడీవో దాస నాయక్, తెదేపా మండల కన్వీనర్ హనుమంతురెడ్డి

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మాడెనహళ్లి పంచాయతీలో శుక్రవారం అట్టహాసంగా శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి మండల అభివృద్ధి అధికారి ఎస్. దాస నాయక్, మండల తెదేపా కన్వీనర్ హనుమంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ బసవ కుమార్ , పంచాయతీ పరిపాలన అధికారి బలరాం రావు, ఆర్ బ్ల్యూఎస్ ఏఈ ధనంజయ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# భూ అక్రమాలపై చర్యలు చేపట్టాలి

## - కొండగట్టు పల్లి రెవెన్యూ సదస్సులో పెద్ద ఎత్తున ఫిర్యాదులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్** : గత వైకాపాలనలో మండల పరిధిలోని కొండగట్టు పల్లి, ఒడ్డు కింద తండా పంచాయతీ పరిధిలో జరి గిన భూ అక్రమాలు, నకిలీ పట్టాలు, అక్రమ లేఔట్ ల పై దర్యాప్తు నిర్వహించి వాటికి బాధ్యులైన వారిని శిక్షించాలని, అర్హులైన వారికి న్యాయం చేయాలని శుక్రవారం మండల పరిధిలోని కొండగట్టు పల్లి లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఫిర్యాదులు చేశారు. తహసీల్దార్ నారాయణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు తెలుగు దేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, చిన్నగాని నారాయణ స్వామి, అటవీ శాఖ అధికారి మహబూబ్ బాషా తదితరులు హాజరయ్యారు. సచివాలయ పరిధిలో గ్రామ ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమ స్యలను సభ దృష్టికి తెచ్చిన వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుం టామని, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ నారాయణ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన ప్రజలు అధికారులకు తమ సమస్యలను తెలియజేశారు. గత వైకాపాలనలో నిబంధనలకు వ్యతిరేకంగా అనర్హులకు ప్రభుత్వ భూములు పట్టాలి చ్చారని, అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసిన అనర్హులకు, అధికార పక్ష నాయకులకు మాత్రమే అక్రమంగా పట్టాలు అందజేశారు. దేవర గుడిపల్లి, ఎల్లారెడ్డి పల్లి రెవెన్యూ పొలంలో సుమారు 250 ఎకరాలను




దొంగ పట్టాలు సృష్టించార న్నారు. వందలాది మందికి ప్రభుత్వ భూములను అక్రమంగా పట్టాలు ఇచ్చారన్నారు. ఒడి కింద తండా సమీపాన గత అధికారపక్ష నాయకులు ముగ్గురు కలిసి సుమారు 6 ఎకరాల ప్రభుత్వ స్థలములో అక్రమ లే అవుట్లు వేసి విక్రయిస్తున్నారని. కొండలు, గుట్టలు, చెరువులకు పట్టాలిచ్చారని వీటి పై సమగ్రత నిర్వహించి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య యాదవ్, పైపేడు ఆంజనేయులు, బాలిరెడ్డి, హరినాథ్ రెడ్డి, గనే నాయక్, శంకర్ నాయక్, రమణ, శేఖర్, రమేష్, ప్రభాకర్, లక్ష్మీపతి, తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రామాంజనేయ యాదవ్ పలువురు రైతులు అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అవగాహన సదస్సు

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని కుటాగుల్ల వద్ద గల ఓబులేశ్వర డిఫెన్స్ అకాడమీ చైర్మన్ ఓబులేసు , లీగల్ అడ్వైజర్ ప్రభాకర్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు శుక్రవారం జన సురక్ష , సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వీర మారుతి, అడ్వకేట్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు వారు ఎప్పుడు ఫోన్ చేసి ఓ టి పి, సివివి నెంబరు అడగరు ఎవ్వరికి పాస్వర్డ్, ఓటీపీ , పిన్ , సి వి వి ఎవ్వరికి తెలపరాదు యాప్స్ డౌన్లోడ్ చేసుకునే టప్పుడు ఫీడ్ బ్యాక్ చూసి డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పబ్లిక్ ఛార్జింగ్ పోర్ట్లు లేధా పోర్టబుల్ వాల్ ఛార్జర్లు వాడకూడదు అని తెలియజేసారు. ఫిషింగ్ కాల్స్ , ఆన్లైన్ మార్కెటింగ్ , క్రెడిట్ కార్డు పై వార్షిక ఫీజు రాయితీ , ఏటీఎం కార్డ్ మోసాలు , స్క్రీన్ షేరింగ్ యాప్ , సిమ్ కార్డ్ వివరాలు దొంగలించడం , ఇంటర్నెట్ సెర్చ్ యూజర్స్ ద్వారా జరిగే మోసాలు , క్యూఆర్ కోడ్ ద్వారా జరిగే మోసాలు, సామాజిక మధ్యమాలలో మనకు తెలిసిన వ్యక్తుల నటిస్తూ చేసే మోసాలు , మీకు లాటరీ వచ్చిందని జరిగే మోసాలు , ఆన్లైన్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జరిగే మోసాలు, ఆన్లైన్ బెట్టింగ్ లో జరిగే మోసాలు, సంక్షేమ పథకాలు




పేరుతో జరిగే మోసాలు , చైన్ మార్కెటింగ్ స్కీం లో జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని తెలియజేశారు. మీరు మోసపోయారని ఏమాత్రం అనుమానం వచ్చిన మీ దగ్గరలో ఉన్న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేయండి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయవచ్చు . లేదా సేవ్ క్రైమ్. జి ఓ వి. ఇన్ అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఓబులేష్ , సిబ్బంది ప్రతాప్ , మోహన్ రెడ్డి , భార్గవ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సొమ్ము అవినీతిపై ప్రత్యేక విచారణ

## - పంచాయతీలపై నిఘా పెట్టిన ప్రభుత్వం- ప్రజల సొమ్ము వెలికితీతకు ప్రత్యేక బృందం

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** గత ఐదేళ్ల ప్రభుత్వంలో పంచాయతీల ద్వారా ప్రజల కందాల్సిన సేవలో ఇష్టారాజ్యంగా లక్షలాది రూపాయల నిధులు ఖర్చు చేసినట్టు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పలు పంచాయతీలపై చర్యలు ఆదేశించినట్టు తెలుస్తోంది. లేపాక్షి మండలంలోని 12 పంచాయతీల పరిధిలో పలు పంచాయతీలలో ప్రజల ధనం తో పాటు పంచాయితీ పరిధిలోని పలు వనరుల ద్వారా వచ్చిన నగదుతో లేని పనులకు బిల్లులు కేటాయించారని నిఘాతో పంచాయతీలపై ప్రత్యేక విచారణకు చర్యలు చేపడుతున్నట్టు సమాచారం. మండలంలోని ఆదాయ వనరులు కలిగిన పంచాయతీ లలో ఇష్టారాజ్యంగా చేయని పనులకు బిల్లులు సృష్టించి సొంత ఖాతాలకు కాకుండా బినామీ ఖాతాలలో నగదును మళ్లించినట్టు ప్రభుత్వం దృష్టికి రావడంతో లేపాక్షి పరిధిలోని పలు పంచాయతీలపై ప్రత్యేక బృందంతో విచారణ చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. అయితే ఆయా పంచాయతీలకు ప్రజల వద్ద నుండి వచ్చే టాక్స్ కాకుండా పంచాయితీ పరిధిలోని రిజిస్ట్రేషన్లు హౌస్ టాక్స్ లేఅవుట్ నిర్మాణాలు కమర్షియల్ దుకాణాలు పంచాయతీ పరిధిలోని కాంప్లెక్స్ నీటి కొళాయిలు పల సాయం కిందన చెట్లు పంచాయతీ స్థలాలలో తాత్కాలిక అనుమతులు సంత మార్కెట్లో తాత్కాలిక ఉద్యోగుల జీతభత్యాలను తదితర వాటిలో జరిగిన బిల్లుల నిర్వహణలపై ప్రత్యేక చర్యలకు పలు బృందాలను ఏర్పాటు చేశారన్నది జిల్లాస్థాయిలో చర్చికి తావిస్తుంది. ఇప్పటికే విచారణ బృందాలు పంచాయతీ పరిధిలోని గ్రామాలలో పంచాయతీల




ద్వారా ఖర్చు చేసిన నిధులపై ఆరా తీస్తున్నట్టు సమాచారం అయితే గతంలో లేపాక్షి మండలంలోని కొన్ని పంచాయితీల తీరుపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన సంఘటనలు కూడా ఉండడంతో పంచాయతీరాజ్ వ్యవస్థ బాధ్యతలు తీసుకున్న ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్టు నిధుల దుర్యోగంపై ప్రత్యేక ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తుంది. అయితే లేపాక్షి లోని పంచాయితీలు ఏవన్నది అధికారుల విచారణలో తేరాల్సింది.

# (మేజర్ న్యూస్ ఎఫెక్ట్)
# చిన్నారుల ఫ్యాషన్ షోకు అనుమతి లేదోచ్...
# కిల్ కిల్ "నఖిల్ 840" !!

**- సంబంధిత శాఖల నుండి అనుమతి లేకుండానే వసూళ్లు - కట్టడి చేసిన ఐసిడిఎస్ కొరడా ఝుళిపించిన 4వ పట్టణ పోలీసులు**

**- నగరంలో పలుచోట్ల స్పాన్సర్స్ పేరుతో ఫ్లెక్సీలు - తీగ లాగితే కదిలిన అక్రమార్కుని డొంక**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** కిల్ కిల్ కిలాడి అంటూ మేజర్ న్యూస్ ప్రముఖంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ఎడిషన్ లో అందరికీ తెలిసేలా ఓ కథనాన్ని శుక్రవారం ప్రచురించింది. సంబంధిత శాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతి లేకుండానే చిన్నారుల ఫ్యాషన్ షో పేరుతో ఎంతోమంది స్పాన్సర్స్ నుండి రూ,లక్షల రూపాయలు వసూలు చేసి సరికొత్త దందాతో చిన్నారుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడని స్పష్టంగా తెలియజేశాము. ఈ కథనంలో తెలియజేసిన వ్యక్తి ఎలక్ట్రిషన్ గా హార్మోని సిటీ లోకీ ప్రవేశించి అక్కడ చేసిన అక్రమాలు, మోసాలు, సోషల్ మీడియాలో ఫాలోవర్స్ అంటూ వేలల్లో విదేశీయులైన సభ్యుల ను చూపిస్తూ చేసిన మోసాలను నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ బృందం నిశిత పరిశీలన చేయగా సినీ అతిధుల ఆహ్వానం పేరుతో అనంత జనానికి కుచ్చుటోపి పెడుతున్న ఉదాంతాన్ని స్పష్టంగా వివరించాము. ఈ మేజర్ న్యూస్ కథనంపై సంబంధిత ఐసిడిఎస్, నాలుగో పట్టణ పోలీసు అధికారులు స్పందించారు. తమ నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే ఈ షో నిర్వహిస్తున్నారని, చిన్నారులకు చిట్టి పొట్టి డ్రెస్సులు వేసి ఫ్యాషన్ షో అంటూ నిర్వహించడం చట్టరీత్యా నేరమని అలాంటి షోలకు తాము అనుమతి ఇవ్వమని , ఒకవేళ ఎవరైనా నిర్వహించిన అట్టి వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని ఘాటుగానే హెచ్చరించారు, అంతేకాదు చిన్నారుల ఫ్యాషన్ షో నిర్వహిస్తామని చెప్పిన ఆర్ కన్వెన్షన్ హాల్ ను ఐసిడిఎస్, నాలుగో పట్టణ పోలీసు అధికారులు సంయుక్తంగా పరిశీలించి సంబంధిత కన్వెన్షన్ హాల్ యాజమాన్యానికి తగిన హెచ్చరికలు కూడా జారీ చేశారు. ఇదిలా ఉంటే.. రూ, లక్షల్లో వసూళ్లు పెద్ద మోసం సంబంధిత అధికారుల నుండి గాని ప్రభుత్వం నుండి గాని ఎలాంటి అనుమతి లేకుండానే చిన్నారుల ఫ్యాషన్




షో అంటూ ఓ ఎలక్ట్రిషన్ నఖిల్ అనే వ్యక్తి ( మాజీ హార్మోనీసిటి ఉద్యోగి ) అనంత నగరంలోని పలు ప్రధాన కూడళ్లలో చిన్నారుల ఫ్యాషన్ షో అంటూ ఓ ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశాడు. ఇది అతి పెద్ద నేరము. అంతేకాదు అందులో స్పష్టంగా పలు ప్రముఖ వ్యాపార సముదాయాలకు సంబంధించిన కంపెనీలను స్పాన్సర్ అంటూ ప్రకటించడం జరిగింది. ఇది తెలియని ఎందరో చిన్నారుల తల్లిదండ్రులు ఈ ఫ్యాషన్ షోలో పాల్గొనేందుకు ఒక్కొక్కరు వందలు చొప్పున పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చినట్లు తెలిసింది. అయితే చిన్నారుల ఫ్యాషన్ షో నిర్వహించేందుకు సవాలక్ష ఆంక్షలు ఉన్న విషయం పాపం ఆ తల్లిదండ్రులకు తెలియక మోసపోవడం ఒక ఎత్తు అయితే ఈ కిల్ కిల్ కిలాడికీ ఇలాంటి మోసాలు కొత్తేమీ కాదు అని తెలిసింది. ఈ మోసాలకు పాల్పడే ఈ కిలాడి 840 విషయంలో ప్రభుత్వం నుండి అనుమతులు లేకున్నప్పటికీ ఫ్యాషన్ షో నిర్వహిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటారు అన్నది జిల్లా అధికారులకు వదిలేద్దాం. ఇదిలా ఉంటే ఆ ఫ్లెక్సీ లోని ముఖ్య అతిథులు ఈ ఫ్యాషన్ షో కి హాజరవుతున్నారా లేదా, అసలు ప్రముఖ కంపెనీలో ఎవరెవరు ఎన్నెన్ని లక్షలు ఈ ఫ్యాషన్ షోకు స్పాన్సర్ చేశారు అన్న మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండానే అనంత నగరంలో పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వసూళ్లకు పాల్పడడం ఎంతవరకు న్యాయమో సంబంధిత జిల్లా అధికారులు, మంత్ర సవితమ్మకే తెలియాల్సి ఉంది.







### అనధికారిక ఫ్యాషన్ షో నిర్వహణపై ప్రజా ప్రతినిధులు సీరియస్

అసలే చిన్నారులు అలాంటి అభం శుభం తెలియని వారికి చిట్టి పొట్టి డ్రెస్సులు వేసి ఫ్యాషన్ షో అంటూ ఓ కార్యక్రమాన్ని నిర్వహించడంపై అనంతపురం జిల్లాకు చెందిన అర్బన్ నియోజకవర్గ ప్రజాప్రతినిధి ప్రసాదు, మహిళా మాత్యులు సవితమ్మ చాలా సీరియస్ గా పరిగణించారని తెలిసింది. చిన్నారుల జీవితాలతో చెలగాటం అడితే చూస్తూ ఊరుకోమని, వారు ఎలాంటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామాని హెచ్చరించారు. అంతేకాదు జిల్లాకు సంబంధించిన ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ నుండి కూడా తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



### నిజాలు నిర్భయంగా రాసే దినపత్రిక సూర్య 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**పరిగి మేజర్ న్యూస్:** మండలపరిధిలోని కోడిగేనహళ్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి అరుణ చేతుల మీదుగా సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగిం ది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక నిజాలను నిర్భయంగా ప్రచురించడంలో ప్రత్యేక స్థానాన్ని సంపా దించుకోవడం అభినందనీయం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు ప్రజలను చైతన్య పరిచేందుకు పత్రికలు అనునిత్యం పని చేస్తుంటాయని అన్నారు. ప్రజలను చైతన్య పరచడంలో ముందుంటున్న సూర్య దినపత్రిక యాజమాన్యాన్ని రిపోర్టర్ల బృందాన్ని అభినందించారు. ప్రజా సమస్యలను తమ పత్రిక ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

### పరిశ్రమల స్థాపనకు పర్యావరణ అనుమతులు తప్పనిసరి

హిందూపురం మేజర్ న్యూస్: పరిశ్రమలు స్థాపించాలంటే తప్పనిసరిగా ఆ స్థానిక ప్రజల అభిప్రాయాల మేరకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని పెనుగొండ ఆర్డిఓ ఆనందరావు పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమకుంట, గొల్లపురం ప్రాంతాల్లో నియోజిన్ ప్రాపర్టీస్ లిమిటెడ్ 350 ఎకరాల్లో స్థాపించ నున్న పరిశ్రమల ఏర్పాటు కోసం పర్యావరణ అనుమతుల నిమిత్తం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆయా గ్రామాల ప్రజలు, ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆంధ్ర కర్ణాటక పర్యావరణ సంస్థలతో అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ ముని ప్రసాద్ పాల్గొన్నారు.




### ప్రజా హృదయనేత మన్మోహన్ మృతి బాధాకరం

**- రాష్ట్రపతి అవార్డు గ్రహీత కేఎండి అలీ ఖాన్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రజా హృదయ నేత భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర బాధాకరమని రాష్ట్రపతి అవార్డు గ్రహీత కే ఎం డి అలీఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృతితో భారతదేశం ఓ రాజకీయ శిఖరాన్ని కోల్పోయిందన్నారు. అలిఖాన్ చేసిన జాతీయ సేవా కార్యక్రమాలను గౌరవించి, ప్రోత్సహిస్తూ.. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అప్పటి అధికార నివాసంలో త్వరలో భోజనానికి ఆహ్వానించారని, మన్మోహన్ సింగ్ గోల్డెన్ ఎరా ఏనాటికి మరిచిపోలేని అనుభూతి అని అలి ఖాన్ పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు.



### జాప్ జిల్లా అధ్యక్షుడిగా బండి సుబ్రమణ్యం రెడ్డి(నందు టైమ్స్)

**- జర్నలిస్టుల సమస్యల పై సుదీర్ఘ పోరాటాలను గుర్తించి బాధ్యతలు**



**అనంతపురం మేజర్ న్యూస్:** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్)అనంతపురం జిల్లా అధ్యక్షునిగా నందు టైమ్స్ సుబ్రహ్మణ్యం రెడ్డి (బండి భాస్కర్ రెడ్డి) నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పున్నం రాజు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ వై. యుగంధర్ రెడ్డి లు శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు. బండి సుబ్రహ్మణ్యం రెడ్డి సుదీర్ఘ కాలం పాటు అనంతపురం జిల్లాలో జర్నలిస్టుగా సేవలంది స్తూనే మరోపక్క జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి, జిల్లాలో జర్నలిస్టులకు ఇంటి పట్టాలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. జర్నలిస్టులో క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను అప్పటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బి నారాయణరెడ్డి ,మంత్రులు రఘువీరారెడ్డి జెసి దివాకర్ రెడ్డి ,సాకే శైలజనాధుల దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం విశేషంగా కృషి చేశారు. ఇంటి పట్టాలు జర్నలిస్టులకు వచ్చే విధంగా తీవ్రంగా కృషి చేశారు. నా సేవలను గుర్తించి నన్ను జాప్ జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని మా జాప్ పాత కమిటీలన్నిటిని రద్దు చేస్తున్నామని. త్వరలో జిల్లా అంతటా కొత్త కమిటీలు వేస్తామని తెలియజేశారు.

## డా మన్మోహన్ సింగ్ మరణం

# భారతదేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం తిలక్ నగర్ లో ఉన్న కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం మహేంద్ర ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి ఆలం నవాజ్ పాల్గొని మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించారని తెలియగానే భారతదేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు ఆయన భారతదేశానికి చేసిన సేవలు మరువలేనివి. ఒక్కసారి మనము గుర్తు చేసుకుంటే భారతదేశానికి కాంగ్రెస్ పార్టీ తరపున కేంద్ర ఆర్థిక మంత్రిగా పదవిలో పనిచేసిన తరుణంలో ముఖ్య భూమిక వహించిన తర్వాత 2004 నుండి 2014 వరకు రెండుసార్లు భారతదేశం ప్రధానమంత్రిగా కాంగ్రెస్ పార్టీ తరపున ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ నాయకుడు డాక్టర్ మన్మోహన్ సింగ్. ఆయన మరణం భారతదేశానికి తీరని లోటు ఆయన భారత దేశ ప్రధానమంత్రిగా కొనసాగిన కాలంలో పౌర సమాచార హక్కు చట్టం. 2005న ప్రవేశపెట్టడం జరిగింది. అదే కాకుండా గ్రామీణ ఉపాధి హామీ పథకం పేదరిక నిర్మూలన, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, రైతుల రుణమాఫీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు లాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ తోనే సాధ్యమైంది. భారత దేశ ప్రజలకు మీరుచేసిన మేలును మర్చిపోరని భావిస్తూ. మీ ఆత్మకు శాంతి కలగాలని మీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటుగా భావించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ అధ్యక్షులు నబి రసూల్, నరసన్న, తాయిదాస్, రామచంద్ర, మహిళా నాయకురాలు సువర్ణ, జిలాన్, జయన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు చార్జీల బాదుడుపై వైకాపా పోరుబాట

**-విద్యుత్ చార్జీల పెంపును తక్షణమే విరమించుకోవాలి**

**ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచేది లేదని ఎన్నికల సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే ప్రజలపై రూ.15 వేలకోట్ల భారాన్ని మోపడం దుర్మార్గపు చర్యగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ శుక్రవారం వైకాపా శ్రేణులతో కలిసి ఉరవకొండలో మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి పోరు బాట పట్టారు. తొలుత స్థానిక ఉరుగాద్రి కళ్యాణ మండపం నుంచి నాయకులు, కార్యకర్తలతో కలిసి వై విశ్వేశ్వర్ రెడ్డి ట్రాన్స్కో డి ఈ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. అనంతరం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్కో ఏ ఈ కి సంబంధిత వినతిపత్రం సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విస్మరించి పరిపాలన సాగిస్తున్నారని, ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు మార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఇంతవరకు ఒక్క హామీ సక్రమంగా అమలు చేయకుండా మోసం చేస్తున్నారని చెప్పారు. గత వైకాపాలనలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో దృఢ సంకల్పంతో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు సంక్షేమ పాలన అందించారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ పాలన సాగిస్తున్నారని, ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని గుర్తు చేశారు. తక్షణమే విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపకుండా తమ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా వైకాపా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వీరన్న, బసవరాజు, మూలగిరిపల్లి ఓబన్న, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, జోగి వెంకటేశులు, ఎర్రి స్వామి రెడ్డి, ఆసిఫ్, వార్డు సభ్యులు ఓబులమ్మ, శర్మాస్, వేమన్న, మాజీ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బోయే సుశీలమ్మ, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రి స్వామి, వడ్డే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల

# సమస్యలు పరిష్కరించాలి

**-ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుల డిమాండ్**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మున్సిపల్ కార్యాలయం నందు దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు (ఎఐటియుసి, సిఐటియు) శుక్రవారం కమీషనర్ లేనందున కమీషనర్ ఛాంబర్ తలుపుకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికుల డిఎ అరియర్స్ కొన్ని సంవత్సరాల నుండి సస్పెండ్ అకౌంట్లో ఉంది అంటున్నారు. కాని కొంతమంది కార్మికులు మరణించడం జరిగినది. రిటైర్మెంటు కూడా అయినారు, ఎస్ఆర్ బుక్కు తీసుకొని ఆడిట్ అధికారులతో బిల్లు చేసుకొని ఎస్టిఓ ఆఫీస్కు పంపిస్తే వారు మొదట మీ బిల్లు రికార్డ్ తెచ్చి చూపించండి, మీ ఇష్టం వచ్చినట్టు ఎస్ఆర్ను చూసి బిల్లు చేస్తే మేము ఒప్పుకోము అనడం జరిగిందని, కావున మా రికార్డును ఎక్కడ ఉందో మాకు చూపించి, ఒక్కొక్క కార్మికునికి ఎంత వుందో తెలపాలన్నారు. కార్మికులకు ట్రెజరీ అయిన తరువాత జీతంలో మొదటగా కొంత అమౌంట్ సిఎఫ్ఎస్ అని కొన్ని నెలలు జీతంలో పట్టుకున్నారని, ఆ అమౌంట్ ఎక్కడ ఉందో తెలపాలన్నారు. 11 నెలలుగా బకాయిపడ్డ క్లాప్ డ్రైవర్ల జీతాలు వెంటనే చెల్లించాలని, మా జీతాలలో ఎపిజిఎల్ఐ కొంత అమౌంట్ పట్టుకున్నారు, కొంతమంది రిటైర్డ్ అయినవారికి బాండ్ రాలేదని, అమౌంట్ ఇవ్వలేదన్నారు. ఎపిజిఎల్ఐ ఆఫీసుకు పోయి అడిగితే ఎప్పటి నుండి పెట్టినారు, వారి జీతాలు బుక్కు చూసి బిల్లులు తయారు చేసి కమీషనర్ ద్వారా పంపించండన్నారు. కావున వెంటనే వారికి రావలసిన నిధులను తెప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రస్వామి, బజంత్రి శ్రీనివాసులు, జె నరసయ్య, కె నరసయ్య, జగదీశ్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం లో శుక్రవారం వై ఎస్ ఆర్ సీపీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు తో కలిసి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం అత్యంత బాధాకరం అని ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, అవిశ్రాంత యోధుడు, మహోన్నత నాయకుడు అని భారత దేశ ఆర్థికశిల్పి మన మోహన్ సింగ్ జి ఆయన మరణం దేశానికి తీరని లోటు అని మన్మోహన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసాడు. రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా, అంతకు ముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, మన దేశానికి సింగ్ జి అందించిన సేవలు అమూల్యం అని మన్మోహన్ సారథ్యంలో మన దేశం అత్యధిక వృద్ధి రేటు సాధించి, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ఇండియన్ ఎకానమీ సూపర్ పవర్ గా గుర్తించబడిందని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంలో సింగ్ జీ సంస్కరణలు కీలకం అని తెలిపారు. ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక మాంద్యం ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడకుండా గాడిలో పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్‌ది అని తెలిపారు. డాక్టర్ సింగ్ హక్కుల ఆధారిత విప్లవం భారత రాజకీయాల్లో సరికొత్త శకాన్ని సృష్టించిందని సమాచార హక్కు చట్టం మన దేశ పౌరుల హక్కులను కాపాడితే, ఉపాధి హామీ పథకం నిరుపేదల జీవితాలకు మార్గదర్శి అయ్యిందని ఆ మహనీయుడి సంస్కరణలు, సాధించిన విజయాలు మన దేశ ప్రతి పౌరుడికి ఆదర్శమని విశ్వేశ్వర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వై విశ్వేశ్వరరెడ్డి, ఎంపీపీ నారాయణ రెడ్డి, కన్వీనర్ బైరెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ కన్వీనర్ కురుబ రామచంద్ర, వడ్డే గంగాధర్, వైస్ ఎంపీపీ దేవా మంజునాథ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ తోపుదుర్తి రామాంజినేయులు, కరుట్లపల్లి అక్కులప్ప, నీలకంఠ రెడ్డి, పరమేష్ రెడ్డి, సర్పంచ్ నాగరాజు, క్రిష్టప్ప, నరేష్, ఎంపీటీసీ రమేష్ నాయక్, రామ్మోహన్, శంకర్ రెడ్డి, డీలర్ శీనా, ఎర్రిస్వామి, గోటుకూరు ఓబులేసు, ప్రకాష్ రెడ్డి, నాగిరెడ్డి, బోయ చిత్తంబరి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని డా మన్మోహన్ సింగ్ మృతికి

## శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గొప్ప ఆర్థికవేత్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ శ్రద్ధాంజలి కార్యక్రమం గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ గొప్ప ఆర్థిక వేత్త రెండు సార్లు ప్రధాని పదవి చేపట్టి భారతదేశ ఆర్థిక వ్యవస్థ ను గాడి పెట్టిన మహనుభావుడు ఆయన బాటలో కాంగ్రెస్ పార్టీ నడుస్తుంది ఆయన ఆర్.బి. ఐ గవర్నర్ గా వున్నప్పుడు బ్యాంకులలో అనేక సంస్కరణలు తీసుకొని వచ్చిన ఘనత మన్మోహన్ సింగ్‌ది అని కొనియాడి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తగరం రామాంజినేయులు పిసిసి డెలిగేట్ పి లక్ష్మి నారాయణ యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రామచంద్ర, మైనార్టీ రాష్ట్ర నాయకులు షేక్ యూసుఫ్, మండల నాయకులు బి పుల్లన్న, కోర్టు మస్తాన్, దాసరి రవికుమార్, కమాన్ తిమ్మారెడ్డి, మహిళా నాయకురాళ్లు ఎం దీప్తి, తులసి తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ చార్జీలపై వైయస్ఆర్సీపీ పోరుబాటలో జన ప్రభంజనం

అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన విద్యుత్ చార్జీలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోరుబాట కార్యక్రమానికి జన ప్రభంజనం సృష్టించారు. అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు ప్రజలలో పెద్ద ఎత్తున స్పందన లభించింది. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తప్పుబడుతూ చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజాస్పందన పెద్ద స్థాయిలో లభించింది.

## అదనపు భారాన్ని తగ్గించాలి

**- అనంత చంద్రారెడ్డి**

ప్రజలపై మోపుతున్న అదనపు భారాలను పూర్తిగా కూటమి ప్రభుత్వం తగ్గించాలని అనంత చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్సార్ విద్యుత్ చార్జీల బోరుబాట కార్యక్రమానికి ఆయన హాజరై పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రతినెల రాష్ట్రంలోని ప్రజానీకం పై అదనపు విద్యుత్ చార్జీల భారాన్ని మోసేందుకు సిద్ధంగా లేరని ఆయన స్పష్టం చేశారు.




## విద్యుత్ చార్జీలను పూర్తిగా తగ్గించాలి

**- రమేష్ గౌడ్**

పెంచిన విద్యుత్ చార్జీలతో సాధారణ మధ్యతరగతి ప్రజల జీవన విధానం పూర్తిగా అతలాకుతలం అవుతుందని పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్ రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రంలోని ప్రజలపై భారాలను మోపుతోందని మండిపడ్డారు. వారికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని తెలిపారు.





# టీడీపీతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

**- కన్వీనర్ కలేకుర్థీ లాలెప్ప**



కనేకల్లు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కనేకల్లు నిర్వహించి పార్టీ మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప అన్నారు. శుక్రవారం కనేకల్ పట్టణంలో హలో సార్ ఇంచార్జి అనంద రాజులు తో కలిసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కలేకుర్తి లాలేప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పాడైపోయిన రోడ్లన్నీ పెద్ద ఎత్తున మరమ్మత్తులు చేసి నూతన రోడ్లను వేయించామన్నారు. మునిపెనుడు లేని విధంగా టిడిపి సభ్యత్వ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కురుభ నాగరాజు, రైతు డిపో చాందు, భాషా, రామన్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ కు ఘననివాళి



కుందుర్పి, మేజర్ న్యూస్ : భారతదేశ మాజీప్రధాని, భారతదేశానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహెూన్నత వ్యక్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత స్వర్గీయ మన్మోహన్ సింగ్ మృతి పట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన నివాళి అర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బొజ్జప్ప ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత రిటైర్డ్ విఆర్ఓ తిప్పేస్వామి స్వగృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మన్మోహన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హనుమంతరాయుడు, గోపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అయ్యప్ప స్వామికి పడి పూజ



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణములోని ఉరవకొండ రోడ్డులో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం బారికి సురేష్ స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్వామివారి ఉదయాన్నే గంగా పూజ పంచామృతాభిషేకము తదితర పూజలు నిర్వహించి సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించి ప్రతిష్టించిన 18 మెట్లను పూలతో ప్రత్యేకంగా అలంకరించి ఘనంగా పడి పూజ నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రసాదం అందించారు. ఈ పూజా కార్యక్రమంలో గురుస్వాములు తిమ్మప్ప, చిక్కన్న, నాగప్ప, ప్రకాష్, మల్లికార్జున, సుధాకర్, సోమశేఖర్ రెడ్డి, ప్రధాన అర్చకులు వినయ్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా

# ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు పనులు

**కుందుర్పి, మేజర్ న్యూస్** : మండల కేంద్రమైన కుందుర్పిలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో స్థానిక పెట్రోల్ బంక్ సర్కిల్ వద్ద ప్రముఖనటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్రపేద ప్రజలదేవుడిగా పిలవబడే స్వర్గీయ నందమూరితారక రామారావు విగ్రహ ఏర్పాటు కోసం టిడిపి నాయకులు శుక్రవారం పనులు వేగవంతం చేశారు. త్వరలో ఎన్టీరామారావు విగ్రహ ఆవిష్కరణ జరుగుతున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు

# ఘన నివాళులు అర్పించిన

### ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశేశ్వర్ రెడ్డి, కూడేరు మండల పార్టీ నాయకులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం లో శుక్రవారం వై ఎస్ ఆర్ సీపీ పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు తో కలిసి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం అత్యంత బాధాకరం అని ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు, అవిశ్రాంత యోధుడు, మహెూన్నత నాయకుడు అని భారత దేశ ఆర్థికశిల్పి మన మోహన్ సింగ్ జి. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని, మన్మోహన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసాడు. రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా, అంతకు ముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, మన దేశానికి సింగ్ జి అందించిన సేవలు అమూల్యం అని, మన్మోహన్ సారథ్యంలో మన దేశం అత్యధిక వృద్ధి రేటు సాధించి, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ఇండియన్ ఎకానమీ సూపర్ పవర్‌గా గుర్తించబడిందని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంలో సింగ్ జీ సంస్కరణలు కీలకం అని తెలిపారు. ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక మాంద్యం ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడకుండా గాడిలో పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్‌ది అని తెలిపారు. డాక్టర్ సింగ్ హక్కుల ఆధారిత విప్లవం భారత రాజకీయాల్లో సరికొత్త శకాన్ని సృష్టించింది. సమాచార హక్కు చట్టం మన దేశ పౌరుల హక్కులను కాపాడితే, ఉపాధి హామీ పథకం నిరుపేదల జీవితాలకు మార్గదర్శి అయ్యిందని, ఆ మహనీయుడి సంస్కరణలు, సాధించిన విజయాలు మన దేశ ప్రతి పౌరుడికి ఆదర్శం అని విశ్వేశ్వర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి, ఎంపీపీ నారాయణ రెడ్డి, కన్వీనర్ బైరెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ కన్వీనర్ కురుబ రామచంద్ర, వడ్డే గంగాధర్, వైస్ ఎంపీపీ దేవా మంజునాథ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ తోపుదుర్తి రామాంజినేయులు, కరుట్లపల్లి అక్కులప్ప నీలకంఠ రెడ్డి, పరమేష్ రెడ్డి, సర్పంచ్ నాగరాజు, క్రిష్టప్ప నరేష్, ఎంపీటీసీ రమేష్, నాయక్ రామ్మోహన్ శంకర్ రెడ్డి, డీలర్ శీనా, ఎర్రిస్వామి, గోటుకూరు ఓబులేసు, ప్రకాష్ రెడ్డి నాగిరెడ్డి, బోయ చిత్తంబరి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంస్కర్త మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

### మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారత ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలు మరువలేనివని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలుపుతూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అది సాధారణ కుటుంబంలో పుట్టి కిరోసిన్ దీపాల వెలుగులో చదువుకున్న మన్మోహన్ సింగ్ దేశ అత్యున్నత స్థానానికి చేరుకున్నారని కీర్తించారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించారని, 33 ఏళ్ళు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగినట్లు గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం అంటే ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటు చేసుకున్నట్లు కొనియాడారు. ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ సంచలన నిర్ణయాలు తీసుకున్నారని, దీంతో అస్తవ్యస్తంగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ఆర్థిక రంగాన్ని పరుగులు పెట్టించినట్లు శ్లాగించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బోయ సుశీలమ్మ, బసవరాజు, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, మూలగిరిపల్లి ఓబన్న, జోగి వెంకటేశులు, ఆసిఫ్, ఎర్రి స్వామి రెడ్డి, కమ్మటి రామాంజనేయులు, వడ్డే ఆంజనేయులు, వార్డు సభ్యులు ఓబులమ్మ, శర్మాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీల

# భూ సమస్యలు పరిష్కరించండి

### తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన సాకే హరి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ ఎస్సీ ఎస్టీల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి తెలిపారు. శుక్రవారం మండల తహసిల్దార్ షర్మిలకు ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను పరిష్కరించాలని బాధితులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం సాకే హరి విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని రకాల భూ సమస్యల ను పరిష్కరించాలని తహశీల్దారు, ఆర్డిఓ, కలెక్టర్ లకు ఎన్నోసార్లు వినతి పత్రాలు అందజేసి పోరాటాలు చేసినప్పటికీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని పరిష్కారం చూపకపోవడం బాధాకరమన్నారు. మండలంలో ఇల్లు స్థలాలు, వ్యవసాయ భూములు అధిక సమస్యలు ఉన్నాయని వాటికి పరిష్కారం మార్గం చూపాలన్నారు. కొన్నిచోట్ల ఎస్సీ, ఎస్టీల భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొని ఏకంగా దళిత, గిరిజలపై దాడులు చేయడం జరుగుతోందన్నారు. డబ్బు, అధికార పలుకుబడిలతో ఎస్సీ, ఎస్టీల భూములను ఆన్ లైన్ లో ఎక్కించుకొని బెదిరిస్తున్నారని వాపోయారు. రెవెన్యూ రికార్డులలో ఎస్సీ ఎస్టీల పేర్లు ఉన్నప్పటికీ సాగులోకి రాకుండా అడ్డు తగులుతున్నారని ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. స్మశాన వాటికలు లేని గ్రామాలను గుర్తించి స్మశాన వాటికలకు స్థలాల కేటాయించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్నటు వంటి దాడులు, అత్యాచారాలపై ప్రత్యేక దృష్టి పెట్టి మండల స్థాయి అధికారులతో కలసి గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక చైతన్య సదస్సులు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు దొన తిమ్మప్ప, గంగన్న, నారాయణస్వామి, పెద్దన్న, తిప్పేస్వామి, భం శంకర్, ప్రభాకర్, దుర్గప్ప, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### అబాకాస్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ మేఘనను అభినందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** 30దేశాల నుండి 6000 మంది విద్యార్థులు హాజరైన అబాకాస్ పోటీలలో మూడో బహుమతి రావడం విశేషం. దేశ రాజధానిలో జరిగిన అబాకాస్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ మేఘనను ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ అభినందించారు. మన ప్రాంతానికి చెందిన మేఘన 30దేశాల నుండి 6000 మంది విద్యార్థుల్లో అబకాస్ పోటీలలో మూడో బహుమతి తీసుకోవడం తో విద్యార్థినీ కృషిని ప్రశంశించారు. వివరాల్లోకెళ్తే కళ్యాణదుర్గం పట్టణంలోని విద్యానగర్ లో నివసిస్తున్న ఉపాధ్యాయ దంపతులు సతీష్, భాగ్యలత కుమార్తె మేఘన 7వ తరగతి చదువుతోంది. 15తారీఖున ఢిల్లీ లో జరిగిన అబాకాస్ ఫోటీ పరీక్ష లో మూడవ బహుమతి అందుకోవడం జరిగింది. ఈ పోటీలలో 30 దేశాలల నుండి సుమారు 6000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో మన ప్రాంతం విద్యార్థి మేఘన పాల్గొని మూడవ బహుమతి పొందడం మన ప్రాంతానికి మంచి పేరు రావడం జరిగింది. భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి కళ్యాణదుర్గం ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో: ట్రస్ట్ వైస్ ఛైర్మెన్ సురేష్, కార్యదర్శి హరీష్, కోశాధికారి అబ్దుల్ వాహబ్, సభ్యులు తిప్పేస్వామి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో హెూరెత్తిన

# వైఎస్ఆర్ సీపీ పోరుబాట

### నిరసన ర్యాలీలో పాల్గొన్న కూడేరు మండల వైయస్సార్సీపి నాయకులు

### ఉరుగాత్రి కల్యాణ మండపం నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

### విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేత





**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం శుక్రవారం రాష్ట్రంలోని అన్ని విద్యుత్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టాలని పార్టీ నేతల పిలుపు మేరకు ఈ కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఊరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఊరు గాత్రి కల్యాణ మండపం నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి విద్యుత్ అధికారులకు పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి ఎంపీపీ నారాయణ రెడ్డి, కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ కన్వీనర్ కురుబ రామచంద్ర, వడ్డే గంగాధర్, వైస్ ఎంపీపీ దేవా మంజునాథ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ తోపుదుర్తి రామాంజినే యులు, కరుట్లపల్లి అక్కులప్ప నీలకంఠ రెడ్డి, పరమేష్ రెడ్డి సర్పంచ్ నాగరాజు, క్రిష్టప్ప నరేష్,ఎంపీటీసీ రమేష్ నాయక్ రామ్మోహన్, శంకర్ రెడ్డి, డీలర్ శీనా ఎర్రిస్వామి, గోటుకూరు ఓబులేసు, ప్రకాష్ రెడ్డి నాగిరెడ్డి బోయ చిత్తంబరి, సంజీవ తదితరులు తదితరులు పాల్గోన్నారు.




# అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు...

### 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

### ప్రస్తుతం 06 కేసులు ఛేదింపు... పాతవి 02 కేసులు

### ఈ దొంగను చాకచక్యంగా పట్టుకున్న బొమ్మనహాళ్ పోలీసులు

### జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆదేశాలతో మీడియాకు వివరాలు వెల్లడించిన కళ్యాణదుర్గం డీఎస్పీ

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ద్విచక్రవాహనాల దొంగతనాలపై నిఘా వేయాలని జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆదేశాలతో కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణల పర్యవేక్షణలో బొమ్మనహాళ్ ఎస్సై నభీరసూల్ మరియు ఆయన సిబ్బంది రాబడిన పక్కా సమాచారంతో శెట్టూరు మండలం అడవిగొల్లపల్లి గ్రామానికి చెందిన అంతరాష్ట్ర దొంగ అయిన సురేశ్ అనే వ్యక్తిని శుక్రవారం నేమకల్లు-బొమ్మనహాళ్ రోడ్డుపై అరెస్టు చేసి, అతని నుండి 12ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. పూర్తి వివరాలు ఇలా... సురేశ్ అనే వ్యక్తి వృత్తిరీత్యా బేల్దారి అని, ఈ పనుల నుండీ వచ్చే సంపాదన ఇతనికున్న చెడు వ్యసనాలకు సరిపోయేవి కాదు. ఈనేపథ్యంలో సులువుగా డబ్బు సంపాదించి తాగుడు, తదితర వ్యసనాలు తీర్చుకునేందుకు టూవీలర్ల దొంగగా అవతారమెత్తాడు. ఇళ్లు, దుకాణాల ముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా ఎంచుకున్నాడు. నకలు తాళాలు సిద్ధం చేసుకుని టూవీలర్లు అపహరించడం మొదలు పెట్టాడు. జిల్లాలోని ఉంతకల్లు, నేమకల్లు, ఉద్దేహాళ్, కనేకల్ క్రాస్, రాయదుర్గం పట్టణం మరియు కర్నాటక రాష్ట్రం బళ్ళారి పట్టణంలో షాపులు, దేవాలయాల ముందర పార్క్ చేసిన మోటార్ సైకళ్లను నకిలీ తాళాల సహాయంతో దొంగలించాడు. బొమ్మనహాల్ పోలీసు స్టేషన్ లో 3 కేసులు, కనేకల్ పోలీసు స్టేషన్లో ఒక కేసు, రాయదుర్గం అర్బన్లో ఒక కేసు, బళ్ళారి పట్టణం కౌలు బజారు పోలీసు స్టేషన్లో ఒక కేసు నమోదు చేశారు. వీటితో పాటు కర్నాటక రాష్ట్రం పరశురాంపురంలో టూవీలర్ దొంగతనం, శెట్టూరు పోలీసు స్టేషన్లో లిక్కర్ కేసు కూడా ఉందన్నారు. ఈ సందర్భంగా నెమకల్లు నుండి బొమ్మనహాల్ కు వెళ్ళు తారు రోడ్డులోని నెమకల్లు క్రాస్ వద్ద సదరు సురేశ్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుండి 12 మోటార్ సైకల్ లను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు.



## పదో తరగతికి వందరోజుల ప్రణాళిక



అగళి మేజర్ న్యూస్: పదో తరగతి విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు నూరు రోజుల ప్రణాళికలను విద్యాశాఖ శ్రీకారం చుట్టిం దని ఎంఈఓ 2 చంద్రశే ఖర్ నాయుడు తెలిపారు. శుక్రవారం ఇనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి సందర్శించి 10వ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ కొనసాగించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. సిలబస్ ఎంతవరకు పూర్తయింది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి పలితాలు సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు

## 29న ఎంఈఎఫ్ జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సమావేశం



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఈనెల 29న గుంటూరులో ఎంఇఎఫ్ జాతీయ రాష్ట్ర కార్యవర్గ అత్యవసర సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర నాథ్ తెలిపారు. సమావేశంలో రాష్ట్రంలో ఉమ్మడి జాబితాలో జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ పర్యటన ఉంటుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉద్యోగులు తమ కర్తవాణి నిర్వహించాలని సూచించారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జాతీయ నాయకులు ఆనంద్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పలక ఆంజనేయులు కదిరి అధ్యక్షులు శ్రీనివాసులు తో పాటు విశ్వనాథ్, నరసింహ పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో ఏనాడైనా రైతుల గురించి ఆలోచించారా..?



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : గత వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటూ అనేకసార్లు విద్యుత్ చార్జీలు పెంచి రైతులను నిండా ముంచారని, నేడు ఆ విషయాన్ని మరిచి కూటమి ప్రభుత్వానికి కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఆరోపణ లు చేస్తున్నారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి వల్లపు సోమశేఖర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపునకు ఈఆర్సికి ప్రతిపా దనలు పంపిందే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 32 వేల 166 కోట్లు భారం వేశారని ఆరోపించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు సిగ్గు తెచ్చుకొని మాట్లాడాలని హితవు పలికారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి

### – వైసీపీ పోరుబాటలో భాగంగా భారీ ఎత్తున ర్యాలీ – విద్యుత్ శాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేత






**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** వైసీపీ అధ్యక్షులు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ దీపిక వేణు రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయం వరకు వైసిపి భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించి కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దీపికమ్మ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 6,000 వేల కోట్లు బాదుడు మొదలైందని, వచ్చే జనవరి నెల నుండి వినియోగదారుల పై మరో 9,412 కోట్ల భారం మోపేందుకు సిద్ధమయ్యారని, రూపాయలు వందల్లో వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు వేలల్లో వస్తుందని, గతంలో ఎస్సీ ఎస్టీ కుటుంబాలు 200 యూనిట్ల లోపు కరెంట్ వినియోగిస్తే బిల్లులు చెల్లించే అవసరం లేదని, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, వ్యవసాయ పంప్ సెట్లకు వెంటనే కనెక్షన్లు ఇవ్వాలని, ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా కరెంట్ చార్జీల పెంపుని నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ విద్యుత్ శాఖ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు, వైసిపి సీనియర్ నాయకులు, మండల కన్వీనర్లు, వార్డ్ ఇంచార్జులు, పార్టీ అనుబంధ విభాగ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలంటూ ధర్నా

అగళి మేజర్ న్యూస్: మడకశిర అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఈరలకప్ప ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీలు పెంపుదలకు పోరుబాట నిరసన ర్యాలీ శుక్రవారం విద్యుత్ ఆఫీస్ ముందు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది కార్యకర్తలతో ఈరలకప్ప కలిసి నిరసన తెలుపుతూ భారీర్యాలీగా బయలుదేరి ఎలక్ట్రికల్ ఏ.డి.ఈ ఆఫీసువరకు వెళ్లి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, మహేంద్ర, సర్పంచ్ లు నటరాజ్,హనుమంత రాయప్ప, పవన్ భోజే గౌడ, జయ కుమార్, కో ఆప్షన్ మెంబర్ నసీర్ సాబ్, వినయ్, ఎంపీటీసీ సతీష్, అగళి మండలం ఎస్సీ సెల్ యువ నాయకుడు ఈరన్న, డ్రైవర్ కృష్ణ,హరీష్, ఆర్ఎంపీ డాక్టర్ శివన్న పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

### – సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కల్గించిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేసుకున్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించా రాన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సానుభూతి తెలియజేశారు.




## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రూ.2,01,116 విరాళం

### – బాలయ్య వీరాభిమాని బండారు బాలాజీ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో గాంధీ సర్కిల్ ఎదురుగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయజి కోసం చౌడేశ్వరి ఆలయ ధర్మకర్త ఎమ్మెల్యే బాలకృష్ణ వీరాభిమాని ముదిరెడ్డిపల్లి కి చెందిన బండారుబాలాజీ మరియు వారి కుమారుడు బండారు ప్రవీణ్ రూ.2,01,116లు విరాళం అందించి ఫౌండర్ కమిటీ శాశ్వత సభ్యత్వంగా నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు కౌన్సిలర్ రఘు, నిమ్మకాయలు రాము, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

### – మంత్రి సవితమ్మ



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయన భారత దేశ ఆర్థిక అవస్థలు గాడిన పెట్టి సంస్కరణ రూప శిల్పి అయిన వ్యక్తి అని దేశం ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ మార్పులు

లేపాక్షి, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని గత నెల నుండి ప్రారంభించడం జరిగింది. గౌరవ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంతాపం తెలుపుతూ 26-12-2024 నుండి 1-1-2025 వరకు ఏడు రోజుల సంతాప దినాలుగా ప్రకటించడం వలన, గతంలో నిర్ణయించిన రెవిన్యూ సదస్సులు షెడ్యూల్ నందు 31-13-2024న మానేపల్లి రెవెన్యూ సదస్సులను 7-1-2025 మార్పు చేయడం జరిగిందని మండల తహసిల్దార్ సౌజన్య లక్ష్మిఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఆయా గ్రామాలలో జరగవలసిన రెవెన్యూ సదస్సులను తేదీల మార్పును గమనించి అందరు సహకరించాలని మండల తహసిల్దార్ కోరారు.

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

### – పిసిసి అధ్యక్షులు ఎంహెచ్ ఇనయతుల్లా

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని మన్మోహన్ సింగ్ నాయకత్వంలోనే భారత్ లో ఆర్థిక సరళీకరణ విధానాలు అమలులోకి వచ్చాయని కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు యం.యచ్ ఇనాయతుల్లా, హిందూపురం అసెంబ్లీ కో ఆర్డినేటర్, యం.ఇ కిఫాయతుల్లా పేర్కొన్నారు. శు క్రవారం వారు పత్రికా ప్రకటన విడుదల చేశారు.మొదట ఆర్థిక మంత్రిగా, తర్వాత ప్రధానిగా దేశంలో సరళీకరణ మొదలై దేశ స్వరూపాన్ని పూర్తిగా మార్చేసిందన్నారు. మన్మోహన్ సింగ్ మృదుస్వభావి, మంచి మేధావి, మంచి అడ్మినిస్ట్రేటర్, మానవతా వాది మాజీ ప్రధాని అని అన్నారు. దేశానికి 13 వ భారత ప్రధానిగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పని చేసిన కాలంలో 2004 నుంచి 2014 వరకు – భారత ప్రధానిగా – ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన – గనుడిగా ప్రసిద్ధి గాంచారన్నారు. 1982 నుంచి 85 వరకు ఆర్బిఐ గవర్నర్ గా పని చేశారని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి మహనీయులు మన మధ్య భౌతికంగా లేక పోయిన – వారు దేశ ప్రజల కోసం అమలు చేసిన సంస్కరణలు ణలు చిర స్థాయిగా నిలిచి పోతాయన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



### వైసిపి పాలనలో అడ్డగోలుగా విద్యుత్ ఛార్జీలు పెంచి

# నేడు నిరసన చేపట్టడం సిగ్గుచేటు

### - టిడిపి హిందూపురం అసెంబ్లీ అధికార ప్రతినిధి మంజునాథ్



హిందూపురం మేజర్ న్యూస్:- వైసీపీ గత ఐదేళ్ల పాలనలో అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచిందే కాక,ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టటం సిగ్గుచేటు అని తెలుగు దేశం పార్టీ హిందూపురం అసెంబ్లీ అధికార ప్రతినిధి , పూలకుంట సర్పంచ్ ఎన్.మంజునాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ సంక్షోభాలు సృష్టించి ప్రజలను కష్టాల పాలు చేయడం, వాటిని చూసి పైశాచిక ఆనందాన్ని పొందడం జగన్ నైజం అన్నారు. తన ఐదేళ్ల పాలనలో ఇలాంటి ఎన్నో పైశాచిక ఆనందాలు పొందాడు జగన్. ఇలా తన వికృత చేష్టలతో విద్యుత్ రంగాన్ని కూడా సంక్షోభంలోకి నెట్టేశాడు. 13 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని వేశాడు. అవకతవకలు ,అవినీతితో విద్యుత్ రంగాన్ని కకావికలం చేశాడు. ఈ నిజాలన్నిటిని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ధర్నా చేయడానికి సిగ్గు లేకుండా సిద్ధమయ్యాడు. తుగ్లక్ లాంటి జగన్ చర్యలను తిప్పి కొట్టడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు అని మంజునాథ అన్నారు.

## చెట్ల పెంపకం వలన మానవ మనుగడకు ఎంతో మేలు




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: విరివిగా చెట్ల పెంపకం వలన భవిష్యత్తు తరాల వారికి ఎంతో మేలు చేకూరుతుందని ఎన్ఎస్ఎస్ యూనిట్ డాక్టర్ బి రమణమూర్తి పేర్కొన్నారు.

పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి ఆదర్శ పాఠశాల, ఉన్నత పాఠశాల లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఎస్వీ వ్యవసాయ కళాశాల తిరుపతి జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో జగరాజుపల్లి ఉన్నత పాఠశాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు శుభ్రత పరిశుభ్రత, మొక్కలు పెంపకం పై విద్యార్థుల అవగాహన కల్పించి అనంతరం అధ్యాపకులు విద్యార్థులతో ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ ఎన్ఎస్ఎస్ యూనిట్ డాక్టర్ బి రమణమూర్తి ఎంకే జోష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాయదుర్గం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని 74 ఉడేగోళం 132కేవీ సబ్ స్టేషన్లో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ బాలచంద్ర శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటన లో తెలిపారు. కావున రాయదుర్గం మరియు గుమ్మగట్ట మండలాల్లోని అన్ని గ్రామాల రైతులు , వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## విద్యుత్ చార్జీల పెంపుపై వైసిపి నాయకులు నిరసన




కదిరి టౌన్, మేజర్ న్యూస్ : వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం వైసిపి సమన్వయకర్త బి ఎస్ మక్బుల్ తో పాటు వైసిపి నాయకులు విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి విద్యుత్ కార్యాలయం వరకు వాల్ నిర్వహించారు. ఆపై విద్యుత్ కార్యాలయం వద్ద విద్యుత్ శాఖ డీఈ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం బిఎస్ మక్బుల్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు బాబు శివ రెడ్డి భవిష్యత్ గ్యారంటీ, సూపర్ సిక్స్ హామీలు తోపాటు విద్యుత్ చార్జీలు తమ అధికారంలోకి వస్తే కొంచెం అని పేర్కొన్నారని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవక ముందే ప్రజలపై 15 వేల కోట్ల భారాన్ని మోపారని మండిపడ్డారు. వెంటనే పింఛన్ చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మళ్లీ రాష్ట్రంలో జగనన్న పాలన రావాలని ప్రజల ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసుల రెడ్డి, మాజీ సమన్వయకర్త ఇస్మాయిల్, రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి,లీగల్ సెల్ లోకేశ్వర్ రెడ్డి, ప్రణీత్ కుమార్ రెడ్డి, నల్లచెరువు రవికుమార్ రెడ్డి, వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలపై

# 30న వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన అనంతపురం నగరంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్టు వామపక్ష పార్టీల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం గణనాయక్ భవన్లో వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప, సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్, ఎస్ యు సి ఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఏసురత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప మాట్లాడుతూ రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి అంబేద్కర్ నినాదం చేయడం కంటే దేవుడిని తెలిస్తే ఏడుసార్లు స్వర్గానికి వెళ్లొచ్చు అంటూ అంబేద్కర్ను కించపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అందుకే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 30 తేదీన నిరసన ప్రదర్శనలు చేపడుతున్నామని , అనంతపురం జిల్లా కేంద్రంలో టవర్ క్లాక్ ఉన్న గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోడీ ప్రభుత్వం అంబేద్కర్ పట్ల ఉన్న వైఖరిని ఈ వ్యాఖ్యలతో రాజ్యాంగం పట్ల చేస్తున్న దాడికి నిదర్శనం అన్నారు. బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తున్న అభ్యుదయవాదులు పాత్రికేయులపై దాడులు చేస్తూ దేశద్రోహం కింద కేసులు నమోదు చేసి చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ప్రైవేటీకరణ కార్పొరేట్ ఇక్కడ విధానాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ మాట్లాడుతూ అంబేద్కర్ పై అనుచితుల వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను మంత్రిత్వము నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అదాని కంపెనీ చేసుకున్న విద్యుత్ ఒప్పందాలు అవకతవకలు, మణిపూర్ మారణకాండ, ఉత్తరప్రదేశ్లో మసీదు కింద శివాలయం ఉందంటూ చేస్తున్న మతచిచ్చు ఉదంతం పట్ల జెపిసి వేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి మెజార్టీ ప్రభుత్వం వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేసే పరిస్థితి ఏర్పడేదని తెలిపారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా నిరసనలు ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్ యు సి ఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర మాట్లాడుతూ తాడిత పీడిత వర్గాలు బహుజనులు అంబేద్కర్ను ఎంతో ఆరాధిస్తారని రాజ్యాంగ నిర్మాత పట్ల అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య వాతావరణాన్ని నాశనం చేసిందన్నారు. బిజెపి దేశంలో మన వాదాన్ని ప్రోత్సహిస్తూ హింసను ప్రేరేపిస్తూ ప్రజాస్వామానికి ముప్పు తెస్తానన్నారు. దీన్ని వామపక్షవా దులుగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు యేసు రత్నం మాట్లాడుతూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి రామిరెడ్డి మాట్లాడు తూ 30వ తేదీన నగరంలో నిర్వహిస్తున్న ర్యాలీని ప్రజాసేమవాదులు ప్రజలు మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల రంగయ్య, జిల్లా కమిటీ నాయకులు టి రామాంజనేయులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, అలిపిర, రమణయ్య, సంతోష్ పాల్గొన్నారు.

# ఘరానా మోసం

### - జిల్లా ఎస్పీని ఆశ్రయించిన బాధితులు

### - న్యాయం చేయాలంటూ కన్నీటి పర్యంతం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఓ కిరాణా దుకాణదారుడు ఘరానా మోసానికి పాల్పడ్డాడు ఒకే ఊరికి చెందిన దాదాపు 125 మంది నుంచి కోట్ల రూపాయల నగదు అప్పు తీసుకొని ప్లేట్ ఫిరాయించాడు. ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడగడంతో ఐపీ నోటీసులు పంపించి షాక్ ఇచ్చాడు. తమకు న్యాయం చేయాలని బాధితులంతా ఎస్పీ కు మొరపెట్టుకున్నారు. ఈ ఘటన కళ్యాణదుర్గం మండలంలోని బాల వెంకటాపురం గ్రామంలో చోటుచేసుకుంది. కళ్యాణదుర్గం మండలం బాలవెంకటాపురం గ్రామంలో ఖాసీం వలి, షాషావలి అనే ఇద్దరు సోదరులు కిరాణా దుకాణం నడుపుతున్నారు అయితే గ్రామంలోని దాదాపు 125 మంది నుంచి నాలుగు కోట్ల 41 లక్షల 93 వేల(? 4,41,93,000) రూపాయలు అప్పు రూపంలో తీసుకున్నాడు. ఒక్కొక్కరితో లక్ష రూపాయల నుంచి 50 లక్షల వరకు నిందితుడు ఖాసింవలి అప్పు తీసుకున్నాడు. కొన్ని రోజులు ఎంతో నమ్మకంతో బాధితులకు వడ్డీ కట్టాడు. అందరికీ నమ్మకం వచ్చేలా వడ్డీ కట్టి బాధితుల నుంచి మరింత నగదు అప్పు తీసుకున్నాడు. అయితే గత రెండేళ్ల నుంచి ఎవరికి వడ్డీ, అసలు చెల్లించకుండా తప్పించుకొని తిరిగేవాడని బాధితులు తెలిపారు. డబ్బు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేయడంతో అందరికీ ఐపీ నోటీసులు పంపాడు. తమ దగ్గర అప్పు తీసుకొని అనంతపురంలోను.. ఇతర ప్రాంతాలలో భవనాలు, బంగారం కొన్నాడని నిందితుడు ఖాసిం వలి పై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొదుపు సంఘాల్లోనూ డబ్బంతా నిందితుడికిచ్చి మోసపోయామని బాధిత మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. కాయ కష్టం చేసి మిగిల్చుకున్న డబ్బంతా తీసుకుని మోసం చేశాడని గ్రామంలోని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ తమకు న్యాయం చేయాలని కోరారు.

# జగన్ చేసిన పాపాల వల్లనే నేటి విద్యుత్ ఛార్జీల భారం

### - జగన్ హయాంలోనే విద్యుత్ ఛార్జీల పెంచాలని నిర్ణయం

### - వైసీపీ చేపట్టిన పోరుబాటపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జగన్ చేతకానితనం, స్వార్థ ప్రయోజనాలతో తీసుకున్న నిర్ణయాల కారణంగానే నేటి విద్యుత్ ఛార్జీల పెంపు అని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. వైసీపీ శుక్రవారం చేపట్టిన విద్యుత్ ఛార్జీలపై పోరుబాట కార్యక్రమం మీద ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2014-19 వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. ప్రజలపై ఎలాంటి భారం వేయకుండా చూశారన్నారు. కానీ ఆ తర్వాత జగన్ విద్యుత్ రంగాన్నే దెబ్బతీశారన్నారు. ఆ రోజు ఉన్న పీపీఏలను రివర్స్ టెండరింగ్ పేరుతో రద్దు చేశారన్నారు. ఆ రోజు నుంచే రాష్ట్రంలో విద్యుత్ కష్టాలు మొదలయ్యాయన్నారు. మరోవైపు విరివిగా లభిస్తున్న సోలార్, విండ్ ప్రాజెక్టులను సద్వినియోగం చేసుకోకుండా తన స్వార్థ ప్రయోజనాల కోసం ఆ కంపెనీలను వెళ్లగొట్టారన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏకంగా పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన విషయాన్ని దాచి పెట్టలేరన్నారు. ట్రూ అప్ ఛార్జీల భారం జగన్ దేనని దగ్గుపాటి అన్నారు. నీ హయాంలోనే విద్యుత్ ఛార్జీల పెంపు పై ప్రతిపాదనలు వచ్చాయని.. చేసేదంతా చేసి ఇప్పుడు నిరసనల పేరుతో నాటకాలు ఆడుతున్నారన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ గాడిలో పెడుతారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల ప్రచారం

**కదిరి, మేజర్ న్యూస్ :** యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహా సభల ప్రచార యాత్ర నేడు మడకశిర నుండి ప్రారంభమై హిందూపురం ,గోరంట్ల మీదుగా కదిరికి శుక్రవారం చేరుకుంది. కదిరిలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా, కోటేశ్వరప్ప ,జిల్లా అధ్యక్షులు జయచంద్ర రెడ్డి గారు బైక్ ర్యాలీ ప్రారంభించి ,ప్రచార జాతను సత్యసాయి జిల్లాలో ముగించారు. ఆపై కడప జిల్లా శ్రేణులకు అందజేయడం జరిగింది. రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలకు కదిరి ప్రాంతం నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్ర మహా సభల్లో జరుగు చర్చలో పాల్గొనాలని, రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీ రాజా, కోటే శ్వరప్ప, అధ్యక్షులు శెట్టిపి జయ చంద్ర రెడ్డి, జిల్లా కోశాధికారి డి .శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 117 జి ఓ రద్దు చేసి 3 4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లో కొనసాగేలా చూడాలని, 12 పి ఆర్ సి అమలు చేసేలోపు 30శాతం ఐ ఆర్ ప్రకటించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయి పడ్డ ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కార్యద జిల్లా కార్యదర్శి వై వి సుబ్బారెడ్డి, ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున, సిపిఎస్ కన్వీనర్ సునీల్ కుమార్, తాలూకా లోని యుటిఎఫ్ వివిధ మండలాల నాయ కులు బ్రహ్మేంద్ర , నాగరాజు, కే ఎం డి హనీఫ్,సంతోష్ ,లక్ష్మీప్రసాద్, ఖాదర్ బాషా , రామసుబ్బయ్య,వెంకట్ నారాయణ రెడ్డి , నాగరాజు నాయక్, రవి వర్ధన్ రెడ్డి, నజీర్, ఇర్ఫాన్,భార్గవ్ ,మధుసూదన్,రెడ్డి రాజేష్, కిషోర్, జబీవుల్లా మహిళా బాధ్యులు మానస, అనిత , వనజ ,శోభ, ప్రత్యూష , సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించు కోవాలి..

- ఆలూరు సాంబశివారెడ్డి
- శింగనమలలో వైఎస్ఆర్‌సీపీ పోరుబాట కార్యక్రమంనకు భారీ స్పందన
- సంపద సృష్టి అంటే ప్రజలపై భారం వేయడమేనా..?





**శింగనమల,మేజర్ న్యూస్ :** అధికారం కోసం ప్రజలకు మాయమాటలు చెప్పి నమ్మించి సీఎం కుర్చీలో కూర్చోగానే అదే ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు అలవాటేనని వైసీపీ అనంతపురము జిల్లా నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి తెలియజేశారు. మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని మండిపడ్డారు. ప్రజలను దగా చేయడం,వంచించడం,నిట్టనిలువునా ముంచడంలో చంద్రబాబు ట్రిబుల్ పీహెచ్‌డీలు పొందినట్లు వున్నారని విమర్శించారు. కరెంట్ చార్జీల బాదుడుపై శుక్రవారం శింగనమల నియోజకవర్గ కేంద్రంలో వైఎస్ఆర్‌సీపీ పోరుబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త యం. వీరాంజనేయులు,సీనియర్ నాయకులు మిద్దె కుళ్ళాయప్ప,శింగనమల మండల ఎంపీపీ యోగేశ్వరి, నార్పల మండల ఎంపీపీ నాగేశ్వర యాదవ్ ,జెడ్పీటీసి నీలం భాస్కర్ ,సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి, రఘునాథరెడ్డి, నరేంద్రరెడ్డి,ఎన్వీ నారాయణ,బికేయస్ సర్పంచ్ పార్వతి, సర్పంచ్ గుజ్జల వెంకట్రాముడు,చాగంటి గురుమూర్తి రెడ్డి హాజరయ్యారు. శింగనమల మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం నుండి మసూద్ స్వామి దర్గా మీదుగా పురవీధులలో నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు,అనుబంధ సంఘాల నేతలతో కలిసి ఆలూరు సాంబ శివారెడ్డి కరెంటు చార్జీల పెంపును ఖండిస్తూ విద్యుత్ సబ్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలర్పించారు. అనంతరం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడంతో పాటు వైయస్సార్ అమర్ హై వైయస్ జగన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేయని హామీలపై నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం శింగనమల మండల విద్యుత్ శాఖ ఏఈ విజయ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో సూపర్ సిక్స్ పేరుతో మభ్యపెట్టారని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. గత ఎన్నికలకు ముందు కరెంట్ చార్జీలను పెంచను తగ్గిస్తానని చెప్పిన చంద్రబాబు ఆరు నెలల్లోనే ఏకంగా రూ. 15,485 కోట్ల భారాన్ని మోపారన్నారు. చంద్రబాబు పాలన చంద్రబాదుడు పాలనగా మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరే రాముడు,రాధాకృష్ణారెడ్డి, దుద్దేకుంట భాస్కర్ రెడ్డి ,పత్తి లక్ష్మీనారాయణ రెడ్డి, మర్తాడు అలీ భాష,అబ్దుల్ , కొప్పెర్ల నాగవర్ధన్ రెడ్డి,శివపురం తిరుపతయ్య,రమణారెడ్డి,పూజారి వెంకటరమణ, అమర్నాథ్ రెడ్డి,మహిళా నాయకురాలు బండి లలిత కళ్యాణి,శివమ్మ,గురుగుంట్ల జగన్మోహన్ రెడ్డి,ఈడిగ పుల్లప్ప, దైవత్వం, ఓబుళపతి, నాగులగుడ్డం దాసరి వెంకటరమణ, ఆది, సందీప్ , ఎంపీటీసీ మురార్జి,బిసి నాయకుడు మురళి, బోయ వెంకటప్ప, వరకూటి కాటమయ్య, లచ్చి, మల్లికార్జున్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బెస్త ప్రసాద్, నాయనవారిపల్లి ఆచారి, బాదే ఆదినారాయణ, నారాయణస్వామి, బొమ్మన భాస్కర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, వడ్డే అంజనేయులు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 29న ఎస్టియు జిల్లా కౌన్సిల్ సమావేశం : ఎస్టియు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 29న శ్రీ సత్యసాయి జిల్లా ఎస్టియు జిల్లా శాఖ కౌన్సిల్ సమావేశాన్ని పుట్టపర్తి మండల పరిధిలోని బీడుపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హరిప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ లు తెలిపారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ కత్తినరసింహారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి , ఉపాధ్యాయ వాణి కన్వీనర్ ,రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరవుతారని ఈ సమావేశాల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటికి పరిష్కార మార్గాలు విద్యారంగం సవాళ్లు మొదలైన విషయాలను చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల కు సమావేశం ప్రారంభమవుతుందని ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఎస్ టి యు కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.

## ఈ ఆదివారమే
# సరిపోదా శనివారం

- ప్రేక్షకుల ముందుకు జీ తెలుగు వరల్డ్ ప్రీమియర్
- 2024కు ఘనమైన వీడ్కోలు అంటున్న జీ తెలుగు ప్రతినిధులు




అనంతపురం, మేజర్ న్యూస్: వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ మూవీ గా జీ తెలుగు ఈ ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు సరిపోతా శనివారం సరికొత్త సినిమాతో ప్రేక్షకులను ఈ సంవత్సరం 2024 ఘనమైన వీడ్కోలు తెలియజేస్తుందని ఈ ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. నేచురల్ స్టార్ నాని, ప్రియాంక మోహన్ నటించిన ఈ సినిమా ఫ్యామిలీ అంటే యాక్షన్ ఎంటర్టైనర్ గా ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు. ఇచ్చిన మాట కోసం సూర్య (నాని ) తన కోపాన్ని వారంలో ఆరు రోజులు అదుపులో ఉంచుకొని, శనివారం మాత్రమే తనకు అన్యాయం చేసిన వారిపై పగ తీర్చుకుంటారని, సోకుల పాలెంలో జరిగిన విషాద ఘటన ఆధారంగా ఈ సినిమా వెండితెరకు పరిచయమే ప్రజల ఆదరణ మళ్లీ జీ తెలుగు పొందేందుకు ప్రేక్షకులు ముందుకు ఈ ఆదివారం టాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ గా సరిపోతా శనివారం సినిమాతో జీతెలుగు తో కలిసి ఈ ఎడాదిని ప్రజలందరూ ఘనంగా ముగించేయడని కోరారు.

# చిల్లవారిపల్లికి చెందిన వైసీపీనాయకుడు జి.నారాయణ రెడ్డి బీజేపీలో చేరిక



తాడిమర్రి, మేజర్ న్యూస్ : తాడిమర్రి మండలం చిల్లవారిపల్లికి చెందిన ప్రముఖ వైసీపీ నాయకుడు శ్రీ జి.నారాయణ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు మరియు బంధువులతో కలిసి శుక్రవారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా, మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వారికి బీజేపీ కండువాలు కప్పి, వారిని పార్టీలో చేరికను సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ, జి.నారాయణ రెడ్డి పార్టీలో చేరడం, బీజేపీకి పెద్ద ప్రాధాన్యత వచినట్లు జి.నారాయణ రెడ్డి బీజేపీతో కలిసి ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల సంక్షేమానికి తన సర్వసాధారణ కృషిని సమర్పిస్తామని చెప్పారు. ఈ చేరికతో పార్టీకి మరింత బలంగా మారవచ్చని, అభివృద్ధి పథంలో కొత్త ఆవిష్కరణలు ఉండవచ్చని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో చేరినవాళ్ళలో నారాయణరెడ్డి, బాలిరెడ్డి, సోమిరెడ్డి, ఓబిరెడ్డి, మంజునాథ్ రెడ్డి, శివరాం రెడ్డి, ప్రకాష్ రెడ్డి, చిన్న ఓబిరెడ్డి తదితరులు చేరారు .

# వడిసిలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు..



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర పట్టణం అమరాపురం బస్టాండ్ వద్ద వెలసిన శ్రీ వడిసిలమ్మ అమ్మవారి దేవాలయంలో శుక్రవారం రాత్రి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజ మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారి ఆలయానికి భక్తాదులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కు బడులు తీర్చుకున్నారు.



## యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహా సభను విజయవంతం చేయండి

మడకశిర మేజర్ న్యూస్:జనవరి 5 నుంచి 8 వరకు కాకినాడలో జరిగే యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహా సభలను విజయవంతం చేయాలని జిల్లా యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు భూతన్న మరియు జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి పిలుపునిచ్చారుఅనంతరం వారు మాట్లాడుతూ..యుటిఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పోరాటం జరిపిందని తెలిపారు వీలైనంత త్వరగా ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు పరచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ జిల్లా కార్యదర్శి నరసింహప్ప నరేష్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

### - సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశ ఆర్థిక సంస్కర్త ,మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటుని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ అతి సాధారణ కుటుంబంలో పుట్టి కిరోసిన్ దీపాల వెలుగులో చదువుకుని దేశ అత్యున్నత స్థానానికి చేరుకున్నారని కొనియాడారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా పనిచేశారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీల సూచనతో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే ఉపాధి హామీ పథకాన్ని అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో మొట్టమొదటిసారిగా ప్రారంభించారని, ఈ పథకం నేడు గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తూ ఆర్థిక భరోసా ఇస్తుందని తెలిపారు.33 ఏళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగిన మన్మోహన్ సింగ్ ఇటీవల అనారోగ్య కారణాలతో క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు. 1987లో ఆయనను కేంద్ర ప్రభుత్వ పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించిందన్నారు. మన్మోహన్ సింగ్ మృతికి జిల్లా కమ్యూనిస్టు పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుందని ఆయన తెలిపారు.

## కొడికొండ చెక్ పోస్ట్‌లో జగన్‌ను కలిసిన దీపిక వేణు రెడ్డి



హిందూపురం మేజర్ న్యూస్:- పులివెందుల నుండి చెన్నా కొత్తపల్లి, పెనుగొండ మీదుగా బెంగళూరుకు వెళ్తున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కొడికొండ చెక్పోస్ట్ రహదారిలో మర్యాదపూర్వకంగా కలిసిన హిందూపురం వైసిపి ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి, తన కాన్వాయ్ లో బెంగళూరుకు వెళ్తున్న జగన్ మోహన్ రెడ్డి కోడికొండ చెక్పోస్ట్ లో భారీ సంఖ్యలో ఉన్న వైసిపి నాయకులు కార్యకర్తలను పలకరించారు, జగన్మోహన్ రెడ్డి దీపికా వేణు రెడ్డిలను ఆప్యాయంగా పలకరించి కరాచలం చేశారు. జై జగన్ జై జై జగన్ అంటూ నినాదాలు చేసిన కార్యకర్తలు. నాయకులు ,కార్యకర్తలు ఉత్సాహం చూసిన జగన్మోహన్ రెడ్డి ఎంతో సంబరపడ్డారు.

## డిఫెన్స్ మద్యంపై పోలీసుల ఉక్కుపాదం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి, అనంతపురము అయిన రామమోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాబడిన సమాచారం మేరకు ప్రోహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం సత్యనారాయణ తెలిపారు. ఆయన తన సిబ్బందితో కలిసి డిఫెన్స్ మద్యంపై దాడులు జరపగా అనంతపురం రూరల్ మండలం నందు ఫెరర్ నగర్ నందు నివాసముంటున్న రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి అయిన వడ్డే శ్రీనివాసులు అను వ్యక్తి వద్ద 74 ఫుల్ బాటిల్ వేర్వేరు రకాల డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ మద్యం బాటిళ్లు బెంగళూర్ నుండి తెప్పించి ఇక్కడ అధిక ధరలకు అమ్ముకోవడం జరుగుతోంది. ఈ మద్యం బాటిళ్లు ఎవరు నుండి సరఫరా అయినవి అనే దానిపై విచారణ కొనసాగుతోంది. దీనిపై కేసు నమోదు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది. ఈ దాడుల్లో సీఐ. సత్యనారాయణ , ఎస్సైలు జయ నరసింహ, జాకీర్ హుస్సేన్ , హెడ్ కానిస్టేబుల్ విజయ భాస్కర్, శివప్రసాద్ , కానిస్టేబుల్ రమేష్, కృష్ణా నాయక్ , ఎర్రి స్వామి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

### - జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురము మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. గత మూడు నెలల్లో రెండు పెద్ద ప్రమాదాలు జిల్లాలో జరిగాయని, జిల్లాలో ప్రమాదాల నివారణ పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగడం చాలా సీరియస్ నెస్ విషయమని, వాటి నివారణకు కృషి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని, ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అందేలా చూడాలని, ఈ విషయమై మానవతా దృక్పథంతో ఆలోచించాలన్నారు. ఏపీఎస్ఆర్టీసీ పరిధిలో బస్సు డ్రైవర్లకు నిత్యం హెల్త్ చెకప్ చేయించాలని, వారికి శిక్షణ కూడా ఇవ్వాలని, దూర ప్రాంతాల బస్సులకు వెళ్లే డ్రైవర్లకు విరామ సమయాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే 37 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరగగా, ఆయా బ్లాక్ స్పాట్లలో సంబంధిత అన్ని శాఖలు కలిపి జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగిందని డిటిసి తెలుపగా, బ్లాక్ స్పాట్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు, ప్రమాదాలు జరిగే స్థలం అని సూచిక బోర్డులను, లైట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గుడ్ సమారిటన్ కు సంబంధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను, అధికంగా వాయిస్ సౌండ్ వచ్చే బైక్ సైలెన్సర్ పై కేసులు నమోదు చేయాలని, హెల్మెట్ ఉపయోగించని వారిపై, సెల్ ఫోన్ పెట్టుకుని డ్రైవింగ్ చేసే వారిపై ఫైన్ వసూలు చేయాలన్నారు. ఆర్.అండ్.బి పరిధిలో ఉన్న రహదారులకు జనవరిలోపు రహదారుల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్లు పెట్టుకున్న వారికి ప్రతినెల బహుమతులు ఇవ్వాలని, అలాంటి వారిని గుర్తించాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమణమూర్తి, డిటిసి వీర్రాజు, డిపిఓ నాగరాజు నాయుడు, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, నేషనల్ హైవే మేనేజర్ టెక్నికల్ మురళీకృష్ణ, నగరపాలక సంస్థ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ వసంతలత, ఆర్.అండ్.బి ఈఈ జేపీ.రెడ్డి, ఇన్స్పెక్టర్ రఘు ప్రసాద్, ఆర్టిటి కోఆర్డినేటర్ తిప్పేస్వామి, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటుచార్జీల పెంపుపై వైస్సార్సీపీ నాయకుల నిరసన ర్యాలీ

### - పెంచిన కరెంట్ చార్జీల నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి

### - కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన నియోజక వర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప



మడకశిర, మేజర్ న్యూస్ :కూటమి ప్రభుత్వం లో కరెంట్ ఛార్జిల పెంపును నిరసిస్తూ, పెంచిన కరెంట్ ఛార్జిల నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు. శుక్రవారం . స్థానిక పట్టణం లోని మాజీ శాసన సభ్యులు వైటి ప్రభాకర్ రెడ్డి నివాసం వద్ద నుండి విద్యుత్ కార్యాలయం వరకు నాయకులు నిరసన ర్యాలీ ని చేపట్టారు . అనంతరం విద్యుత్ కార్యాలయం ఎదుట కూటమి ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేస్తూ, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వారు విద్యుత్ అధికారి కి వినతి పత్రం అందచేశారు . ఈ కార్యక్రమం లో భాగంగా వైస్సార్సీపీ నియోజక వర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ,. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలకే ప్రజలపై కరెంట్ ఛార్జిలను పెంచి వారిపై పెను భారం మోపిందన్నారు.ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ప్రజలను నమ్మబలికారని తీరా అధికారం వచ్చాకా సూపర్ సిక్స్ పథకాల అమలు కూటమి ప్రభుత్వ నాయకులు మర్చిపోయారన్నారు.అదే విదంగా ప్రభుత్వం అధికారం చేపట్టినటినుంచి రాష్ట్రంలో వైస్సార్సీపీ నాయకులపై ప్రతీకార కక్షలకు కూటమి నాయకులు దిగితున్నరన్నారన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని కూటమి నాయకులు రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జిలను పెంచడం దారుణమన్నారు . పెంచిన విద్యుత్ ఛార్జిల నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని వైస్సార్సీపీ నియోజకవర్గం సమన్వయ కర్త ఈరలక్కప్ప డిమాండ్ చేశారు. లేనిపక్షం లో పెద్ద ఎత్తున ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలలో ఎండగడుతూ పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడతామని కూటమి ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం సమన్వయ కర్త ఈరలక్కప్ప,మాజీమంత్రి నరసేగౌడ్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి,మరియు రాష్ట్ర సంయుక్తకార్యదర్శి రవిశేఖర్ రెడ్డి ,రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ అధ్యక్షులు రంగేగౌడ్,జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహ మూర్తి, ఎంపీపీ సత్యనారాయణ., ఆనందరంగారెడ్డి, మాజీరాష్ట్రకార్పొరేషన్ చైర్మన్లు,డైరెక్టర్లు,రాష్ట్రముఖ్యనాయకులు,ఐదుమండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్, టౌన్అధ్యక్షులు, మండలఅధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, కోకన్వీనర్లు, మాజీడీలర్లు, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డ్ కుటుంబానికి న్యాయం చేయండి



రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలం లోని రాయంపల్లి వద్ద ఉన్న గవిశిద్దేశ్వర స్టీల్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన భూప సముద్రం గ్రామానికి చెందిన నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని సీపీఐ తాలూకా కార్యవర్గ సభ్యులు కావలి కొట్రేష్ డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెక్యూరిటీ గార్డు నాగరాజు ఫ్యాక్టరీలోనే మరణించినా , జరిగిన విషయాన్ని బయట కు పొక్కనివ్వకుండా , ఫ్యాక్టరీ మేనేజర్ మృతుడి ఇంటికి వెళ్లి అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారన్నారు. అయితే 5నెలలు గడిచినా కేవలం రూ .15 వేలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. సెక్యూరిటీ గార్డ్ ఏజెన్సీ తరపున రూ.25 వేలు వచ్చాయన్నారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయకపోతే సోమవారం నుండి ఫ్యాక్టరీ ముందు ధర్నా చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం తాలూక కార్యదర్శి తిప్పేస్వామి, సెక్యూరిటీ గార్డ్ కొడుకు , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.